ప్రజాశక్తి





గురువారం 28 మార్చి 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

తాగునీటికి రేషన్

- ఖాళీ అవుతున్న చెరువులు
- 27 గ్రామాలకు ట్యాంకర్లతో నీటి సరఫరా
- రోజుకు ఒక్కొక్కరికి 15 లీటర్లే
- మచిలీపట్నం కార్పొరేషన్, పెడన మున్సిపాల్టీల్లో రెండు మూడు రోజులకొకసారి

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

వేసవి ప్రారంభంలోనే గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో (మంచినీటి చెరువులు) నీరు అడుగంటింది. దీంతో కృష్ణాజిల్లాలోని పలు పట్టణాలు, గ్రామాల్లో తాగునీటికి రేషన్ పెట్టారు. పరిమితంగా మాత్రమే నీటిని సరఫరా చేస్తున్నారు. పెడన అసెంబ్లీ నియోజకవర్గంలోని 27 గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా మనిషికి 15 లీటర్ల చొప్పున సరఫరా చేస్తున్నారు. మచిలీపట్నం సమీపంలోని తరకటూరు సమ్మర్ స్టోరేజీ ట్యాంకులో నీటి మట్టం తగ్గిపోవడంతో ఉన్న నీటినే పొదుపుగా వాడుతున్నారు. మచిలీపట్నం కార్పొరేషన్, పెడన మున్సిపాల్టీతోపాటు మరో 110 గ్రామాలకు కొన్నిసార్లు రెండు రోజులకు, మరికొన్నిసార్లు మూడు రోజులకు ఒకసారి మాత్రమే తాగునీటిని సరఫరా చేస్తున్నారు.

జిల్లాలో 266 సమ్మర్ స్టోరేజీ ట్యాంకులున్నాయి. ఐదు ట్యాంకుల్లో నీరు పూర్తిగా ఖాళీ అయింది. రెండు చెరువుల్లో సామర్థ్యంలో 25 శాతం, 42 చెరువుల్లో 50 శాతంలోపు మాత్రమే నీరు నిల్వ ఉంది. సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో నీటి నిల్వ అడుగంటడంతో పెడన మండలంలోని 17 గ్రామాలకు, కృత్తివెన్ను మండలంలోని ఐదు గ్రామాలు, బంటుమిల్లి మండలంలోని ఐదు గ్రామాలకు ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్నారు. ఈ గ్రామాల్లో నివసించే వారికి ఒక్కొక్కరికి 15 లీటర్లు మాత్రమే సరఫరా అవుతోంది. గూడూరు మండలం తరకటూరులో ఉన్న సమ్మర్ స్టోరేజీ ట్యాంకు ద్వారా మచిలీపట్నం కార్పొరేషన్, పెడన మున్సిపాల్టీతోపాటు గూడూరు, పెడన, మచిలీపట్నం రూరల్ మండలాల్లోని 110 గ్రామాలకు తాగునీరు సరఫరా అవుతోంది. ఈట్యాంకులో 3,300 ఎంఎల్‌డి నీరు నిల్వ ఉండాల్సి ఉండగా, 1000 ఎంఎల్‌డికి తగ్గిపోయింది. దీంతో గతంలో రోజువిడిచి రోజు నీటిని సరఫరా చేసే మచిలీపట్నం కార్పొరేషన్‌కు రెండు రోజులకు ఒకసారి మాత్రమే సరఫరా చేస్తున్నారు. పెడన మున్సిపాల్టీకి మూడు రోజులకు ఒకసారి నీరు సరఫరా అవుతోంది. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. బందరు రెవెన్యూ డివిజన్లోని మచిలీపట్నం నగరపాలక సంస్థలో 1.80 లక్షల మంది, పెడనలో 35 వేల మందితోపాటు 110 గ్రామాలకు సంబంధించిన మరో 1.50 లక్షల మంది తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. సముద్ర తీరానికి దగ్గరగా ఉన్న ఈ పట్టణాలు, గ్రామాల్లో భూగర్భంలో ఉప్పునీరు ఉంది. తాగునీటి సరఫరా తగ్గిపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు ఉప్పునీటినే రోజువారీ ఇతర అవసరాలకు ఉపయోగించుకోవాల్సి వస్తోంది.



మచిలీపట్నం రూరల్ ప్రాంతంలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్న దృశ్యం

ఏప్రిల్ 7 తర్వాతే నీరు విడుదల

వేసవిలో తాగునీటి ట్యాంకులు నింపడానికి పులిచింతల నీటినే ప్రకాశం బ్యారేజీ నుండి మళ్లించాల్సి ఉంది. పులిచింతలలోనూ 4.8 టిఎంసిల నీరు మాత్రమే నిల్వ ఉంది. ఈ నీటినే కృష్ణానది పరీవాహక ప్రాంతంలోని అన్ని స్టోరేజీ ట్యాంకులను నింపాల్సి ఉంది. అవసరం మేరకు దఫదఫాలుగా తక్కువ మొత్తంలో నీటిని విడుదల చేస్తే భూమిలోకి ఇంకిపోవడం, ఆవిరిరూపంలో ఎక్కువ మొత్తంలో నీరు వృధా అవుతుంది. ఈ క్రమంలోనే విభజనకు పూర్వపు కృష్ణా, గుంటూరు జిల్లాలకు ఏప్రిల్ 7వ తేదీ తర్వాత నీటిని విడుదల చేస్తామని నీటి పారుదల శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ నీటిని సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో నింపితేనే కొంతమేర తాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని అధికారులు చెబుతున్నారు.

పోతినకు మొండిచేయి

- బిజెపి విజయవాడ పశ్చిమ అభ్యర్థిగా సుజనా చౌదరి
- తీవ్ర నైరాశ్యంలో జనసేన శ్రేణులు



సుజనా

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి, వన్‌టౌన్

జనసేన విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్‌కు నిరాశే ఎదురైంది. పొత్తులో భాగంగా ఈ సీటును జనసేనకు కేటాయించి తనకు టికెట్ ఇవ్వాలని గత కొద్దిరోజులుగా ఆయన నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అయినా ఆయనకు రిక్తహస్తమే ఎదురైంది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆయన గోడు పట్టించుకోలేదు. పొత్తుల్లో భాగంగా పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థిని బిజెపి బుధవారం ప్రకటించింది. మాజీ కేంద్ర మంత్రి యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి)ని ఖరారు చేసింది. ఇప్పటికే ఆరు ఎంపి స్థానాల అభ్యర్థుల పేర్లు ప్రకటించిన బిజెపి తాజాగా పది అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. దీంతో ఇప్పటి వరకు తనకు తప్పకుండా టికెట్ వస్తుందనే సమ్మకంతో ఉన్న జనసేన నియోజకవర్గ ఇన్చార్జి, పార్టీ నగర అధ్యక్షుడు, రాష్ట్ర అధికార ప్రతి నిధి పోతిన వెంకట మహేష్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గత కొద్ది రోజులుగా ఈ సీటును బిజెపి కేటాయించినట్లు వార్తలు రావడంతో పోతిన పలు రూపాల్లో నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఆయన 2019లో జనసేన తరఫున పోటీ చేసి ఓడిపోయారు. నాటి నుంచి ఇదే నియోజక వర్గాన్ని అంటిపెట్టుకొని పార్టీ కార్యకలాపాలు సాగిస్తున్నారు. 2024 ఎన్నికల్లో తనకే ఈ సీటును కేటాయిస్తారని ధీమాతో ఉన్నారు. అయితే గత కొద్ది రోజులుగా రాజకీయాలు మారిపోయాయి. జనసేనకు కాకుండా బిజెపి ఆ సీటును దక్కించుకుంది. జనసేనను పక్కన పెట్టి బిజెపి అభ్యర్థిగా సుజనా చౌదరిని ప్రకటించడంతో పోతినతోపాటు ఆయన అనుయాయులు, పార్టీ శ్రేణులు తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. ఇన్నేళ్ళు కష్టపడిన వారికి గుర్తింపు లేక పోవడం, సీటు దక్కక పోవడం ఎంత వరకు న్యాయమని జనసేన శ్రేణులు....టిడిపి, బిజెపి పెద్దలను ప్రశ్నిస్తున్నాయి. ఈనేపథ్యంలో వారు బిజెపికి ఎలా సహకరిస్తారనేది (మిగతా 6లో)

స్వతంత్ర అభ్యర్థిగా పోతినను గెలిపించుకుంటాం

మహేష్‌కు టికెట్ దక్కకపోవడంతో బుధవారం రాత్రి విజయవాడ కొత్తపేటలోని జనసేన పార్టీ కార్యాలయానికి పెద్ద సంఖ్యలో నగరాల సామాజిక వర్గానికి చెందిన వారు, కాపు నేతలు చేరుకున్నారు. పోతిన మహేష్‌ను స్వతంత్రంగానైనా పోటీ చేయాలని ఒత్తిడి చేశారు. పవన్ కళ్యాణ్ న్యాయం చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆయనను గెలిపించుకుంటామని స్పష్టం చేశారు.



సమావేశమైన పోతిన అభిమానులు

ప్రచార అనుమతులపై ప్రత్యేక దృష్టి

ఎన్‌టిఆర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రచారం, అందుకు అవసరమయ్యే వాహనాలు, ఇతర అనుమతుల మంజూరుకు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి అనుమతులు ఇస్తామని ఎన్‌టిఆర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు.. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించి నిర్దేశ రూట్‌మ్యాప్ అందించి అనుమతులు పొందాలన్నారు. ర్యాలీలు, రోడ్ షోలు వంటి కార్యక్రమాల అనుమతికి ప్రదేశం, రూట్ మ్యాప్, ర్యాలీలో పాల్గొను వారి సంఖ్య, తేదీ, సమయం తదితర వివరాలను సంబంధిత రిటర్నింగ్ అధికారికి తెలియజేసి అనుమతి పొందాలన్నారు. పార్టీలు తమ తాత్కాలిక కార్యాలయాల్లో 4X8 అడుగులకు మించకుండా బ్యానర్, ఒక ఫ్లాగ్‌ల ఏర్పాటుకు అనుమతి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో వై.ఆంజనేయరెడ్డి, షేక్ అబ్దుల్ సత్తార్ (వైసిపి), వై.రామయ్య (టిడిపి), డీవీ కష్ణ (సిపిఎం), ఎం.వినోద్ కుమార్ (బిఎస్‌పి), కె.పరమేశ్వరరావు (ఆప్), కేఎస్ఎస్ శాస్త్రులు (బిజెపి), జి.సురేష్ (ఐఎన్‌సి), ఎలక్షన్ సెల్ సూపరిండెంటెంట్ ఎం.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు

బుద్ధప్రసాద్‌కు టికెట్ ఇవ్వకపోతే రాజీనామాలు

పలువురు సర్పంచ్‌ల హెచ్చరిక

ప్రజాశక్తి - అవనిగడ్డ : మాజీ ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్‌కు అవనిగడ్డ అసెంబ్లీ టికెట్ ఇవ్వకపోతే టిడిపికి రాజీనామా చేస్తామని నియోజకవర్గంలోని పలువురు సర్పంచులు ప్రకటించారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో సర్పంచ్‌లు మీడియాతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో అనేక ఇబ్బందులకు గురైన తమకు బుద్ధప్రసాద్ అండగా నిలిచారని తెలిపారు ప్రతి సందర్భంలోనూ భరోసా నిలిచారని గుర్తుచేశారు. ఆయనకు టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా టికెట్ ఇవ్వాలని, లేని పక్షంలో తామంతా రాజీనామా చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ముప్పలనేని రవి ప్రసాద్, పైడిపాముల కష్ణకుమారి, బాణావత్ వెంకటేశ్వరమ్మ, దున్న రాజేష్, మండలి ఉదయభాస్కర్, ఉండ్రాజు లంకమ్మ ప్రసాద్, కొక్కిలిగడ్డ మాధవి, హోలిమెట్ల ఏసుబాబు, దిడ్ల జానకి రాంబాబు, మద్దాల వెంకటేశ్వరరావు, నాగులపాటి శ్రీనివాసరావు, తలసిల నరసింహారావు, నల్లూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. జనసేన మచిలీపట్నం ఎంపి అభ్యర్థి వల్లభనేని బాలశౌరి ?



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్‌లు

అవనిగడ్డ అభ్యర్థి విక్కృతి శ్రీనివాస్ !

అలాగే జనసేన పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపి వల్లభనేని బాలశౌరిని ప్రకటించే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. అలాగే అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గ జనసేన పార్టీ అభ్యర్థిగా స్థానికుడైన విక్కృతి శ్రీనివాస్‌ను ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రకటించవచ్చని సమాచారం.



రంజాన్ దీక్షల వేళలు

ఇఫ్తార్ : గురువారం సాయంత్రం 6.34

సహర్ : శుక్రవారం ఉదయం 4.51



గేట్ ఫలితాల్లో ఎల్‌బిఆర్‌సిఇ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - మైలవరం : గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్ (గేట్,) శాస్త్ర సాంకేతిక రంగ విశ్వవిద్యాలయాల్లోని కళాశాలలో పోస్టు గ్రాడ్యుయేషన్ చేసేందుకు రాయవలసిన అర్హత పరీక్ష ఫలితాల్లో స్థానిక లక్కిరెడ్డి బాల్రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.అప్పారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 40 మంది విద్యార్థులు విద్యార్థులు ఆల్ ఇండియాలో మెరుగైన ర్యాంకులు సాధించారన్నారు. ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగంలో కూరపాటి రూబీ 160వ ర్యాంకు, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగ విద్యార్థి ఎం సుకుమార్ 620 వర్యాంక్, సాధించారన్నారు. వెయ్యిలోపు ఏడుగురు విద్యార్థులు ర్యాంకులు సాధించారు. వీరిని కళాశాల ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమేష్ రెడ్డి డిన్స్ వివిధ విభాగాధిపతులు అభినందించారు.


విద్యార్థుల వివరాలను సేకరిస్తున్న ఉపాధ్యాయులు

నూతన ప్రవేశాలకు విద్యార్థుల గుర్తింపు

ప్రజాశక్తి - తిరువూరు : వచ్చే విద్యా సంవత్సరానికి నూతన ప్రవేశాలకుగానూ స్థూల నమోదు నిష్పత్తి (జిఈఆర్)లో భాగంగా మండలంలోని వివిధ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పరిధిలోని ఐదేళ్ల వయస్సు కలిగిన పిల్లల వివరాలను గుర్తిస్తున్నట్లు ఆంగ్ల భాష ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు ఎం.రాంప్రదీప్ తెలిపారు. బుధవారం అయన గానుగపాడు అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి 5 ఏళ్ళు పూర్తయిన పిల్లల వివరాలను సేకరించారు. ఐదేళ్ల లోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపిస్తే వారికి ప్రభుత్వం పౌష్టిక ఆహారంతో పాటు ఆటలు పాటలు వంటి కార్యక్రమాలను ప్రభుత్వం నేర్పిస్తుందన్నారు. ఫలితంగా వారిలో భయం పోతుందని మానసికంగా ఎంతో అభివృద్ధి చెందుతారని చెప్పారు.

వైసిపి హయాంలోనే నందిగామ అభివృద్ధి

ఎంఎల్‌ఎ జగన్మోహనరావు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలోని మెయిన్ బజార్ 5వ వార్డులో వైసిపి శ్రేణులతో కలిసి.. ప్రతి గడపకు తిరుగుతూ, ఎన్నికల ప్రచారం ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్ పాలనలో ఎమ్మెల్యేగా తన ఐదేళ్ల పదవీ కాలంలో నియోజక వర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశానన్నారు.


గడపగడపకూ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ

నందిగామకు రెవిన్యూ డివిజన్ సాధించామని, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు, వంద పడకల ఆసుపత్రి మంజూరు, రూ.1.30 కోట్లతో శివాలయం అభివద్ధి పనులకు శంకుస్థాపన, కేంద్రీయ విద్యాలయం మంజూరు, నగర పంచాయతీ నుండి మున్సిపాలిటీగా అప్ గ్రేడేషన్, అనాసాగరం- డివిఆర్ కాలనీలలో వైయస్సార్ హెల్త్ క్లినిక్ లను ఏర్పాటు చేసామన్నారు. బాబు జగ్జీవన్ రామ్ భవనాన్ని అత్యాధునికంగా అభివద్ధి చేశామని, పేదలకు పట్టణ పరిధిలో 3 లే అవుట్లలో ఇల్లు లేని పేదలకు 2,250 మందికి ఉచితంగా ఇళ్ల పట్టాలు అందజేశామన్నారు. ప్రభుత్వ పాఠశాలలను అభివద్ధి చేశాం అన్నారు. తనకు ఓటేయాలని కోరారు.

మామిడి తోటల పరిశీలన

ప్రజాశక్తి - విస్సన్నపేట : మండలంలోని మామాడి తోటలను బుధవారం అగ్రికల్చర్ అండ్ హార్టికల్చర్ సంబంధించిన అధికారులు పరిశీలించారు. మామిడి దిగుబడి సరిగ్గా లేనందున రైతులు తీవ్ర నష్టపోయారని ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదు నేపథ్యంలో నూజివీడు మామిడి పరిశోధన కేంద్రం నుండి సైంటిస్ట్ సాలి రాజు, విస్సన్నపేట మండలం హార్టికల్చర్ అధికారి నరేంద్ర కుమార్ మామిడి తోటలను పరిశీలించారు. మామిడి పంట దిగుబడి రావాలి అంటే కనీస సూచనలు పాటించాలని వేప పిండి పిచికారి, చెట్టు కింద మంటలు సోలార్ లైట్లు, ఎండి పుల్లలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ప్రధానంగా వాతావరణం కూడా అనుకూలించాలని తెలిపారు. రైతులు తక్కువ ఖర్చుతో ఈ సూచనలు పాటిస్తే ఫుడ్ కాస్ట్ పెరుగుతుందని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు విస్సంపల్లి నాగరాజు, కెవిపిఎస్ జిల్లా నాయకులు మేకల జ్ఞానరత్నం, రైతు సంఘం మండల నాయకులు పులిబళ్ళ ఏడుకొండలు హార్టికల్చర్ విస్సన్నపేట అసిస్టెంట్ ఉదయ్ భాస్కర్ పాల్గొన్నారు. **రెడ్డిగూడెం :** రెడ్డిగూడెం మండలంలో మామిడి తోటలను కీటకాలు, హార్టికల్చర్ శాస్త్ర వేత్తలు పరిశీలించారు. ఈ సందర్భంగా కీటకాల శాస్త్రవేత్త జి.శాలిరాజు, హార్టికల్చర్ అధికారి బొమ్మిన నరేంద్ర కుమార్ మాట్లాడుతూ రెడ్డిగూడెం, ఎ.కొండూరు, జి.కొండూరు మండలాల్లో ఉన్న మామిడి తోటలను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక


విస్సన్నపేటలో...


రెడ్డిగూడెంలో...

అందజేస్తామని తెలిపారు. గతంలో రైతు సంఘం నాయకులు పివి.ఆంజనేయులు, ఎం.మాధవరెడ్డి తదితరులు కలెక్టర్ డిల్లీరావును కలిసి ఈ ప్రాంతాల్లో ఉన్న మామిడి తోటలను పరిస్థితిపై వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు స్పందించిన కలెక్టర్ ఈ బృందాన్ని పంపించారు. శాస్త్రవేత్తల వెంట రైతు సంఘం నాయకులు మద్దిరెడ్డి మాధవరెడ్డి, ఉయ్యూరు కృష్ణారెడ్డి, అప్పిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పురుగు నివారణకు సూచనలు

ప్రజాశక్తి - విస్సన్నపేట : మండలంలోని కొండపర్వ, గ్రామాల్లో నూజివీడు మామిడి పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త జి.శాలి రాజు, మండల ఉద్యాన అధికారి నరేంద్రకుమార్, వివిధ మామిడి తోటలను పరిశీలించి మామిడి రైతులకు సలహాలు, సూచనలను అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో మామిడిలో తామర పురుగు, నల్ల తామర పురుగు ఉధృతి ఎక్కువగా ఉందని దీనిని సకాలంలో గుర్తించి సమగ్ర సస్యరక్షణ చర్యలు తీసుకుంటే నాణ్యమైన అధిక దిగుబడులు సాధించొచ్చని అన్నారు. ఈ తామర పురుగులు మామిడి పూత, కాయల నుంచి రసాన్ని పీల్చి నష్టాన్ని కలుగజేస్తాయి. పుష్ప గుచ్చాల పైన, పిందెల పైన చర్మం గీకి రసం పీల్చటం వలన వక్కపొడి రంగులో చర్మం బీటలు వారి కాయ నాణ్యత తగ్గిపోతుందన్నారు. ఒక్కొక్క చెట్టుకి 4 కేజీల వేప పిండిని వేయాలని, నీలి రంగు జిగురు అట్టలను ఎకరానికి 40-50 ఏర్పాటు చేయాలని సూచించారు. పూత ప్రారంభ దశలో వేపనూనె 10వేల పిపిఎం, ఒక లీటరు నీటికి 1 ఎంఎల్ లేదా 1500 పిపిఎం, ఒక లీటరు నీటికి 2ఎంఎల్ కలిపి పిచికారి చేయాన్నారు. గానుగ నూనె ఒక లీటరు నీటికి 2ఎంఎల్ లేదా గానుగ సబ్బు 7.5 గ్రాములు కలిపి పిచికారీ చేయాలన్నారు. రసాయన పద్ధతిలో పిప్రోనిల్ 2 ఎంఎల్ లేదా అసిఫేట్ 1.5 ఎంజి లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.3 ఎంఎల్ లేదా థయోమితాక్సం 0.3 గ్రాము లేదా డైమితోయేట్ 2 ఎంఎల్ లేదా స్పినో సాడ్ 0.3 ఎంఎల్ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, ఎఫ్‌పిఒ రైతులు, గ్రామ ఉద్యాన సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

హాస్టల్ పరిశీలన

ప్రజాశక్తి - వత్సవాయి : ఆరోగ్యంతోనే విద్య - ఎంఇఒ నాగరాజు, స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న అవకాశాలను వినియోగించుకొని విద్యార్థులు కావాలని మండల విద్యాశాఖాధికారి ఎల్.నాగరాజు అన్నారు. మంగళవారం వత్సవాయి మండలం పరిధిలోని మొక్కపేట జడ్పీ హైస్కూల్లో నిర్వహిస్తున్న సీజనల్ హాస్టల్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ విద్య ఆవశ్యకతను బాల బాలికలకు వివరించారు. అనంతరం కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేసిన శానిటరీ నాప్‌కిన్స్‌ని ఇంచార్జ్ హెచ్‌ఎం పిచ్చేశ్వరితో కలిసి పంపిణీ చేశారు. సంస్థ నిర్వాహకులు సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ బాలబాలికలు ఆరోగ్యంగా ఉన్నపుడే విద్య మీద మనస్సు పెట్టగలుగుతారని తెలిపారు. తమ సంస్థ విద్య, వైద్య రంగాల్లో కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, పలువురు పాఠశాల సిబంది, ట్రస్ట్ సిబంది పాల్గొన్నారు.



విద్యార్థినులకు సలహాలిస్తున్న ఎల్.నాగరాజు

'వాగ్దానాలు పూర్తిగా నెరవేర్చలేదు'

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఐదు సంవత్సరాలలో కేవలం తాడేపల్లి ప్యాలెస్‌కే పరిమితమైన జగన్ నేడు ఎన్నికలు, బస్సు యాత్ర సందర్భంగా ప్రజల్లోకి వెళ్తున్నారని టిడిపి జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురాం విమర్శించారు. పట్టణంలోని రఘురాం స్వగృహంలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రఘురాం మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ప్రజలకు ఎన్ని రకాల వాగ్దానాలు ఇచ్చాడో మనం చూశాం, ఏ వాగ్దానాన్ని జగన్ పూర్తిగా నెరవేర్చలేదన్నది మనకు కనపడుతున్న వాస్తవం అన్నారు. సంక్షేమం పేరు మీద తానేదో చేశానని చెప్పుకుంటూ ప్రజల్లోకి వెళ్లాలని అనుకుంటున్నారని విమర్శించారు. రైతుభరోసా రూ.13,500 ఇస్తానని, కేవలం రూ.7500 కుదించారన్నారు. వడ్డీలేని రుణాలేమయ్యాయని ప్రశ్నించారు. పాలు లీటర్‌కు రూ.4 సబ్సిడీ ఇస్తానని ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ రాష్ట్ర పరిశీలకుడు గింజుపల్లి రమేష్, ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధికార ప్రతినిధి తాళ్లూరు వెంకటేశ్వర్లు, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కన్నెబోయిన రామలక్ష్మి ప్రసాద్, జగ్గయ్యపేట మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కారుపాటి డేవిడ్, చిల్లకల్లు టిడిపి గ్రామ నాయకులు, గుంజా వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

టిడిపిని గెలిపించాలి: సౌమ్య

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణం కాకాని నగర్ మాజీ ఎమ్మెల్యే కార్యాలయంలో టిడిపి, జనసేన, బిజెపి నేతలు నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనాసరావుతో కలిసి ఉమ్మడి సమన్వయ కమిటీ సమావేశం టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నిర్వహించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ నియోజకవర్గంలో మూడు పార్టీలు కలిసి పని చేసి ఎన్డీయే కూటమిని గెలిపించాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు మూడు పార్టీ నాయకులు సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. 100 పడకల వైద్యశాల మంజూరైందని రెండు సంవత్సరాల నుంచి చెబుతూ పని ప్రారంభించకుండా ఎన్నికల కోడ్ వచ్చే ముందు శంకుస్థాపన చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు.


మాట్లాడుతున్న సౌమ్య

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి తెలంగాణ రాష్ట్రం చిలుకూరు గ్రామ కాపురాస్తులు జనపనేని కృష్ణరావు, జానకి రూ.10,116లు విరాళంగా అందజేశారు. దాతలకు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొమరగిరి రవీంద్ర భరద్వాజ్ తీర్థ ప్రసాదాలు అందజేసినట్లు ఆలయ ఉప కమిషనర్, కార్యనిర్వహణాధికారి డి.శ్రీరామ వరప్రసాదరావు తెలిపారు.

హుండీ లెక్కింపు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం అంబారుపేటలో సత్యమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో హుండీ కానుకలు లెక్కించారు. బుధవారం గుంటుపల్లి గ్రూపు దేవాలయాల పివికె సీతారావమ్మ పర్యవేక్షణలో 145 రోజులకు యాత్రికులు సమర్పించిన కానుకల ద్వారా రూ.15,38,238లు ఆదాయం వచ్చిందని ఆలయ ఇఒ పామర్తి సీతారామయ్య తెలిపారు. ఈ హుండీకానుకల లెక్కింపులో గ్రామ విఆర్ఒ అప్పారావు, హెడ్ కానిస్టేబుల్ రామారావు, ఆలయ అర్చక స్వాములు సుబ్బారావు, దేవాదాయ శాఖ సిబ్బంది శ్రీదేవీ, మోహన్, శ్రీ దుర్గా శివ సాయి సేవా సమితి సభ్యులు, గ్రామ నాయకులు శ్రీనివాసరావు రాంబాబు, పాల్గొన్నారు.

డీజిల్ చోరీ

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం బైపాస్ రోడ్‌లో పార్కింగ్ చేసి ఉన్న లారీల్లో నుండి డీజిల్‌ను గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం అర్ధ రాత్రి చోరీ చేశారు. లారీ యజమానులు తెలిపిన వరాలు ప్రకారం ప్రతిరోజులాగే కిరాయిలు లేని సమయంలో బైపాస్‌లో లారీలను పార్క్ చేశామని, 3 లారీల్లోని డీజిల్ ట్యాంకుల నుండి గుర్తుతెలియని దొంగలు రూ.40 వేలు విలువ చేసే డీజిల్‌ను దొంగిలించారని తెలిపారు. ట్యాక్స్‌లు కట్టలేక మామూళ్లు ఇవ్వలేక కిరాయిలు లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతుంటే లారీల్లోని డీజిల్ కూడా చోరీ చేస్తే అప్పులు పాలై వాహనాలు అమ్ముకోవాల్సి వస్తుందని లారీ యజమానులు వాపోతున్నారు. నిత్యం వందలాది వాహనాలు తిరిగే హైవేల పైనే చోరీలు జరిగితే లారీలకు తమకు భద్రత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెట్రోలింగ్ సిబ్బంది నిఘా పెట్టి చోరీలు జరగకుండా చర్యలు తీసుకోవాలని లారీ యజమానులు కోరుతున్నారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక తారకరామా నగర్‌లో 4వ సచివాలయ పరిధిలో వాలంటీర్‌గా పనిచేస్తున్న నక్క బోయిన ఎస్తేరు రాణి అనారోగ్యంతో మంగళవారం మృతిచెందింది. బుధవారం స్థానిక వైసిపి నాయకులు గ్రామ సర్పంచ్ మంజు భార్గవి, ఉప సర్పంచ్ చామల సీతారామిరెడ్డి, పట్టణ అధ్యక్షులు పాల నారాయణరెడ్డి 13,14 వార్డు సభ్యురాలు వహీదా బేగం, ఎర్ర గోపాల రాధిక, ఎంపిటిసి సభ్యులు సాగా సీతమ్మ, కోడూరు జగదీష్ రాణి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.20 వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ మౌలాలి, మంజు డానియల్ పాల్గొన్నారు.

ముగిసిన పది పరీక్షలు

ప్రజాశక్తి - మైలవరం ఈ నెల 18 నుంచి ప్రారంభమైన పదో తరగతి పబ్లిక్ పరీక్షలు బుధవారంతో ప్రశాంతంగా ముగిశాయి. ఆఖరి పరీక్ష సోషల్‌కు రెగ్యులర్ విద్యార్థులు 1101కి 26 మంది, 79 మందిప్రైవేటు విద్యార్థులకు 53 మంది గైర్హాజరైనట్లు ఎంఇఒ బాలు తెలిపారు.

దేశాన్ని కాపాడుకునేందుకు బిజెపిని ఓడిద్దాం

సిపిఎం నేతలు వైవి, వైఎన్



సమావేశంలో మాట్లాడుతున్న నరసింహారావు

ప్రజాశక్తి-చల్లపల్లి: ప్రమాదంలో ఉన్న దేశాన్ని కాపాడుకునేందుకు రానున్న ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. సిపిఎం అవనిగడ్డ నియోజకవర్గ కార్యకర్తలు, సానుభూతిపరుల సమావేశం స్థానిక గ్రామీక గుంటూరు బాపనయ్య భవనంలో మండల కార్యదర్శి యద్దనపూడి మధు అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశంలో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కుల మతాల మధ్య చిచ్చుపెట్టి మరోసారి అధికారంలోకి రావాలని ప్రయత్నం చేస్తున్న బిజెపిని ఓడించాలని కోరారు. ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయని బిజెపితో టిడిపి, జనసేన జట్టు కట్టడంపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వైసిపి, టిడిపి ఎలక్టోరల్ బాండ్లు తీసుకోవడంపై విమర్శించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు మాట్లాడుతూ ఇండియా వేదికలో గల పార్టీలతో రాష్ట్రంలో సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్‌తో కలిసి ఎన్నికలలో పోటీ చేస్తున్నట్లు చెప్పారు. జాతీయ స్థాయిలో బిజెపిని ఎదుర్కో గల శక్తి ఇండియా వేదికకు మాత్రమే ఉందన్నారు. ఉద్యోగ, కార్మికులు అంగన్వాడి, ఆశ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రజా సంఘాలతో కలిసి సిపిఎం ఒక్కటే పోరాటం చేసిందని గుర్తు చేశారు. కార్పొరేట్ సంస్థల కోసం పరిశ్రమలు తాకట్టు పెడుతున్న బిజెపిని ఓడించేందుకు ప్రజల సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా, మండల కమిటీ సభ్యులు వెనిగళ్ల నాగమణి, దేసు రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. తొలుత గుంటూరు బాపనయ్య, చల్లపల్లి నారాయణరావుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రోడ్డుప్రమాదంలో యువకుడికి గాయాలు

ప్రజాశక్తి-చల్లపల్లి

ద్విచక్ర వాహనం ఢీకొని యువకుడు తీవ్ర గాయాలకు గురయ్యాడు. చల్లపల్లికి చెందిన అబూ బకర్ సిద్ధిఖ్ చల్లపల్లి మండలం లక్ష్మీపురం శివారు రామానగరంలో గ్రామ సచివాలయం పక్కన వలావ్ స్టాల్ నడుపుతున్నాడు. మంగళవారం సాయంత్రం తన షాపు సమీపంలో రోడ్డుపై నడిచి వెళ తుండగా అతివేగంగా దూసుకువచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ప్రమాదంలో యువకుడి రెండు కాళ్లు, చేతులు విరిగిపోయాయి. కుటుంబ సభ్యులు గుంటూరు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

ఉయ్యూరు పంచాయతీలో ఆశీల పాట

ప్రజాశక్తి-ఉయ్యూరు

ఉయ్యూరు నగర పంచాయతీలో రోజువారీ ఆశీల పాట రికార్డు స్థాయిలో రూ.16.90 లక్షలు పలికింది. పట్టణంలో రోజువారీ ఆశీలు వసూలు చేసుకునేందుకు బుధవారం నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వేలంపాటలో ముగ్గురు వ్యక్తులు పోటీ పడ్డారు. గత సంవత్సరం కంటే పెద్ద మొత్తానికి పాడుకోగా నగరపంచాయతీకి పెద్దమొత్తంలో ఆదాయం లభించింది. జంపాన బసవశంకర్ రూ.16.90 లక్షలకు పాట దక్కించుకున్నాడు. కోవిడ్ తరువాత రెండు సంవత్సరాలు నియోజకవర్గ అధికార పార్టీ ముఖ్య ప్రజాప్రతినిధి అండతో వైసిపికి చెందిన ఆయన అనుచరుడు తూతూ మంత్రంగా వేలం పాట పెట్టించి తక్కువ మొత్తానికి దక్కించుకున్నాడు.

పేర్ని వైఫల్యం వల్లే తాగునీటి సమస్య : కొల్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): పేర్ని నాని వైఫల్యంతోనే మచిలీపట్నంలో తాగునీటి సమస్య తలెత్తిందని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర విమర్శించారు. స్థానిక 4వ డివిజన్‌లో బుధవారం బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు.డివిజన్ ప్రజలు తాగునీటి సమస్యను రవీంద్ర దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు లేవనెత్తిన సమస్యపై రవీంద్ర స్పందిస్తూ మచిలీపట్నం నియోజకవర్గంలో తాగునీటి ఎద్దడి తలెత్తడానికి శాసన సభ్యులు పేర్ని నానినే కారణం అన్నారు.ప్రజలకు అందించాల్సిన తాగునీటిని రాత్రి సమయాల్లో పెద్ద ఎత్తున టిప్పర్లతో ప్రైవేట్ వ్యక్తులకు దోచి పెడుతున్నారని విమర్శించారు. ఒక్కొక్క టిప్పర్ రూ.15 వేలకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. మట్టితో పాటు తాగునీటిని కూడా అమ్ముకుంటున్న చరిత్ర నానికే దక్కుతుందన్నారు. గతంలో తాము తాగునీటి సమస్య



రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నాం అని,వేసవి రాక ముందే తాగునీటి సమస్యపై దృష్టి పెట్టాం ప్రజలు ఇబ్బంది పడకుండా జాగ్రత్త తీసుకున్నామన్నారు.కానీ నేటి వైసీపీ ప్రభుత్వంలో తాగునీటి సమస్యను గాలికి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



దర్గాలో కిట్టు పూజలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్నం మండలం పెదకరగ్రహారం గ్రామంలోని శ్రీ బాబా ఫరీద్ మస్తాన్ అవులియా (ఫరీద్ బాబా) 57వ ఉరుసు మహోత్సవం సందర్భంగా బుధవారం తెల్లవారుజామున బాబా వారి శుద్ధి స్నానం, గంధం మహోత్సవంలో అనంతరం జరిగిన పూజ కార్యక్రమాల్లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ కన్వినర్ శౌంలి ఫరీద్, పట్టణ అధ్యక్షులు సలార్ దాదా, కార్పొరేటర్లు కాగిత బున్నీ, నాయకులు శీలం బాబ్జి, మహమ్మద్ సాహెబ్, గూడవల్లి నాగరాజు పాల్గొన్నారు.

కొడాలి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-గుడివాడ: గత 20 సంవత్సరాలుగా గుడివాడ నియోజకవర్గ శాసన సభ్యుడిగా తనపై నమ్మకం ఉంచి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తున్న ప్రజలు ఐదో సారి కూడా



ఎమ్మెల్యేగా తనకు అవకాశాన్ని ఇవ్వాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) కోరుతూ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. బుధవారం స్థానిక ఒకటో వార్డులోని నాగవరప్పాడులో విజయదుర్గమ్మ దేవస్థానంలో, పలు చర్చిలలో ప్రత్యేక పూజలు, ప్రార్ధనలు చేసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకుని కొన్ని సమస్యలు వెంటనే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను, నాయకులు మండలి హనుమంతరావు, పాలేటి చంటి పాల్గొన్నారు.



గన్నవరం 'బార్' అధ్యక్షునిగా రామచంద్రమూర్తి విజయం

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం బార్ అసోసియేషన్ ఎన్నికలు బుధవారం అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగాయి. అధ్యక్షునిగా కోసూరి సుబ్రమణేశ్వరరావుపై గొల్లనపల్లి శ్రీనివాస రామచంద్రమూర్తి ఘన విజయం సాధించారు. వైస్ ప్రెసిడెంట్ గా తిరువీధి వెంకయ్యపై లోకం వేణుబాబు, జనరల్ సెక్రటరీగా జాస్తి తాతారావుపై రామకూరి ప్రకాశరావు గెలుపొందారు. సెక్రటరీగా రాజ శ్రీ శారద ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ట్రెజరర్‌గా రామిశెట్టి విమల్ కుమార్, లేడీ రిప్రెసెంటేటివ్‌గా లంక భగీరథి, ఈడే వాసవి సంయుక్త విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో న్యాయవాది గొల్లనపల్లి శ్రీనివాస రామ చంద్ర మూర్తి పానెల్ అందరూ గెలుపొందారు. బార్ మాజీ అధ్యక్షులు కలపాల వెంకట రమణ, ఎస్‌టిజి నీరజ, గారపాటి రవి, యువ న్యాయవాదులు పిల్లె క్లైవ్, జి రూప్‌కుమార్, నల్లమోతు రమేష్, పి వెంకటేశ్వర్లు గెలిచిన వారిని అభినందించారు.

ఐపిఎల్ పందేల జోరు

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం నియోజకవర్గంలో ఐపిఎల్ మ్యాచ్‌పై పందేలు జోరుగా సాగుతున్నాయి. యువకులు డబ్బు సంపాదించాలని ఉద్దేశంతో అప్పులు చేసి పందేలు కడుతున్నారు. చివరకు అప్పులే మిగిలి వాటిని తీర్చే మార్గం లేక ప్రాణాలు కోల్పోతున్నారు. గతంలో హనుమాన్ జంక్షన్లో ఓ యువకుడు క్రికెట్ బుకీల వేధింపులకు మరణించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం మళ్లీ ఐపీఎల్ మ్యాచ్ ప్రారంభమైంది. పందేల రాయుళ్లు రహస్యంగా ఫోన్ల ద్వారా పెద్ద ఎత్తున పందేలు కాయిస్తున్నారు. ఒకటికి రెండు, నాలుగు రెట్లు ఇచ్చి యువకులను ఆకర్షిస్తున్నారు. పోలీసులు ఎంత నిఘా పెట్టినా పందేలు మాత్రం ఆగడం లేదు. గన్నవరం నియోజకవర్గంలో దావాజీగూడెం, అల్లాపురం, కేసరపల్లి,బీబీ గూడెం, గన్నవరం పరిసర ప్రాంతాలలో భారీగా క్రికెట్ బెట్టింగ్ జరుగుతుందని తెలుస్తోంది. క్రికెట్ బుకీలను కంట్రోల్ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

లబ్ధిదారులకు నగదు జమ చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-గుడివాడ: రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా రుణమాఫీ, ఆసరా, చేయూత పథకాల లబ్ధిదారులకు నగదు జమ చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం గుడివాడ సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో



మాట్లాడుతూ సిఎం జగన్ బటన్ నొక్కారు కానీ డబ్బులు రాలేదని మహిళలు ఆందోళన చెందుతున్నారన్నారు. నందివాడ మండలంలో సుమారు 780 డ్వాక్రా గ్రూపుల వరకు ఉంటే 380 గ్రూపులకు డబ్బులు జమ అయ్యాయన్నారు. జొన్నపాడు గ్రామంలో అయితే 100 గ్రూపులు ఉండగా 25 గ్రూపులకే నగదు వచ్చిన పరిస్థితి ఉందన్నారు. గత ప్రభుత్వం పసుపు కుంకుమ కింద మూడు విడతలు డబ్బులు ఇస్తామని చెప్పి రెండు విడతలు మాత్రమే ఇచ్చిందన్నారు. ఈ సమావేశంలో ఐద్వా పట్టణ కార్యదర్శి పి.రజని తదితరులు పాల్గొన్నారు.

క్రికెటర్లతో ప్రయాణించే అవకాశం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: ప్రముఖ పానీయాల బ్రాండ్ థమ్స్ అప్ ఐసిసి టీ-20 ప్రపంచ కప్ సందర్భంగా నూతనంగా వరల్డ్ కప్ కా తూఫాన్ పేరుతో నూతన ప్రచారాన్ని ప్రారంభించినట్లు సంస్థ రీజనల్ హెడ్ ఎం.కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా క్రికెట్ ఔత్సాహికులకు వెస్టిండీస్ పర్యటించే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా థమ్స్ అప్ ప్యాకెన్ స్కాన్ చేసే అవకాశాన్ని వినియోగదారులకు కల్పించినట్లు పేర్కొన్నారు. దీని ద్వారా ప్రయాణించే అవకాశాన్ని గెలుచుకోవచ్చని తెలిపారు. ఈ ఆఫర్ ఈ నెల 30వ తేదీ వరకు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవచ్చన్నారు.

కృష్ణాలో తనిఖీలు ముమ్మరం : కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కృష్ణాజిల్లాలో తనిఖీలను మరింత ముమ్మరం చేసి ప్రచార సామాగ్రి, మద్యం, నగదు, కానుకలను పట్టుకునేందుకు పటిష్టమైన చర్యలు చేపడతామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి తెలిపారు. బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మద్యం, నగదు, ప్రచార సామాగ్రి పట్టివేత, ఫిర్యాదుల పరిష్కారం, వివిధ రకాల అనుమతులు మంజూరు, ఎన్నికల ప్రవర్తన నియమావళి పటిష్ట అమలు, ఇంటి నుండే ఓటింగ్ లో పాల్గొనుట (హోమ్ ఓటింగ్), పోస్టల్ బ్యాలెట్ తదితర ఎన్నికల అంశాలపై జిల్లాల వారీగా సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ విసి హాల్ నుండి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పోలీసు అధికారితోను, ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్ బందాలతో మాట్లాడామని ఇకపై గట్టిగా నిఘా ఉంచి ఆకస్మిక తనిఖీలు ముమ్మరం చేస్తామన్నారు. అక్రమంగా ఉంచిన లేదా రవాణా అవుతున్న ప్రచార సామాగ్రిని గాని నగదు, మద్యం, కానుకలను గాని గుర్తించి పట్టుకుంటామని చెప్పారు.అనంతరం జిల్లా ఎన్నికల అధికారి జిల్లాలోని ఎన్నికల అధికారులతో మాట్లాడుతూ సీజర్ మేనేజ్మెంట్ వ్యవస్థ పటిష్టంగా పనిచేయాలని ఇకపై అదనపు ఎస్పీ ఆధ్వర్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ బందాలు, స్టాటిక్ సర్వైలెన్స్ బందాలు, రవాణా, ఎక్సైజ్, అమ్మకం పన్నుల శాఖ అధికారులు గట్టి నిఘా ఉంచి ఆకస్మిక తనిఖీలు ముమ్మరం చేసి అక్రమ రవాణాలను గుర్తించి పట్టుకోవాలని స్పష్టం చేశారు.హోమ్ ఓటింగ్ లో 85 సంవత్సరాల పైబడి ఉన్న వద్ధులు, 40 శాతం పైబడి వికలత్వం ఉన్న వారిని సంప్రదించి వారు వాస్తవంగా పోలింగ్ కేంద్రానికి వస్తారా రాలేరా గమనించి 12 డి అభ్యర్థన దరఖాస్తులను తీసుకోవాలన్నారు. రాజకీయ పార్టీలు గానీ, పోటీ చేయు అభ్యర్థులు గానిఇంటింటి ప్రచారానికి కూడా తప్పనిసరిగా ముందస్తు అనుమతి పొందాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుంచి సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, అదనపు ఎస్పీ జి వెంకటేశ్వరరావు, రిటర్నింగ్ అధికారులు పి. వెంకటరమణ, బాలసుబ్రమణ్యం, పి పద్మావతి, డి రాజు, శ్రీదేవి పాల్గొన్నారు.

బస్సు యాత్ర విజయవంతం కావాలని ప్రార్థనలు



ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ఆసిఫ్, తదితరులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వ ర్యంలో రాష్ట్రం లోని పేదల అభ్యున్నతిని సాధిస్తారని వైసిపి పశ్చిమ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి షేక్ ఆసిఫ్ అన్నారు. ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తూ చేపట్టిన బస్సుయాత్ర విజయవంతం కావాలని కోరుతూ బుధవారం పాతబస్తీ పంజా సెంటర్‌లోని దర్గాలో ఆసిఫ్ పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసిఫ్ మాట్లాడుతూ చంద్రబాబు తన కూటమితో మరోసారి ప్రజలను మోసం చేయటానికి అడ్డగోలుగా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రజలందరికీ మేలు చేసే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలను తన గుండెల్లో పెట్టుకొని రాజ్యాధికారంలో భాగస్వాములను చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి కావాలో, అడుగడుగునా ప్రజలను మోసం చేసిన చంద్రబాబు కావాలో ప్రజలకు తెలుసన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర మైనారిటీ సీనియర్ నాయకులు షేక్ బాజీ షాహిద్, నయీమ్, సింగ్ తదితర మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

కరాటే విద్యార్థులకు సర్టిఫికెట్లు



ప్రజాశక్తి - భవానీపురం : విద్యాధర పురంలోని రాయల్ విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులకు కరాటే, సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ పొందినందుకు గానూన బుధవారం సర్టిఫికెట్లు అందజేశారు. క్రవ్ మగ సెల్ఫ్ డిఫెన్స్ స్టేట్ చీఫ్ గోచోరీ కరాటి ఫెడరేషన్ స్టేట్ ప్రెసిడెంట్ ఎగ్జామినేర్ ప్రముఖ న్యాయవాది ఎం.హనుమాన్, రాయల్ విద్యానికేతన్ స్కూల్ ప్రిన్సిపల్ టి.నారాయణరావు చేతుల మీదగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్లో చదువుతో పాటు అనేక ఎక్స్‌ట్రా కరిక్యులర్ ఆక్టివిటీస్, విద్యార్థులకు ఎంతో క్రమశిక్షణ ఆరోగ్యకరం, దఢ సంకల్పం కల్పించే కరాటే ఇలాంటి క్రీడలు రాయల్ స్కూల్‌లో ప్రోత్సహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా దివ్య ప్రభోత్సవం

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు: తిరుపతమ్మ అమ్మవారి చిన్న తిరునాళ్ళ ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు బుధవారం రాత్రి దివ్య ప్రభోత్సవం కన్నుల పండువగా సాగింది. ముందుగా ఆలయంలోని శ్రీ గోపయ్య సమేత అమ్మవారి ఉత్సవ మూర్తులను బయటకు తీసుకు వచ్చి వివిధ రకాల గజ పూలమాలలుతో, విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించిన దేశంలోనే అత్యంత ఎత్తైన దివ్య ప్రభపైకి అమ్మవారిని, స్వామి వారిని వుంచి రాత్రి 8.34 నిమిషాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శాలివాహనులు రజకులు వివిధ రకాల క్రతువులు కుంభం నిర్వహించి తదుపరి కార్యనిర్వహణాధికారి, డిప్యూటీ కలెక్టర్ కె.రమేష్ నాయుడు, కొబ్బరి కాయలు కొట్టి దివ్య ప్రభోభోత్సవాన్ని ప్రారంభించారు. గ్రామానికి చెందిన రైతులు ఎడ్ల జతలను ప్రభకు కట్టి ఆలయ చుట్టూ ప్రభోభోత్సవం కొనసాగించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా డీసీపీ కె. శ్రీనివాసరావు , ఎసిపి రవికిరణ్ పర్యవేక్షణలో సీఐ, ఎస్ఐ పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఉభయ తెలుగు రాష్ట్రాలు నుండి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.



ప్రభోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

అదనపు ఛార్జీలు దారుణం

నోటీసులివ్వకుండానే ఫ్యూజు తొలగింపు యత్నం : అడ్డగించిన ప్రజలు, సిపిఎం

ప్రజాశక్తి - అజిత్ సింగ్ నగర్ : హనుమంతరావు అనే ఆటో కార్మికునికి రూ.4వేలు విద్యుత్ ఛార్జీ కట్టాలని 3 రోజుల కిందట తెలియజేసిన విద్యుత్ అధికారులు నోటీసులు ఇవ్వకుండానే ఫ్యూజు తొలగించేందుకు ప్రయత్నించారు. అంతేకాకుండా ఇంట్లోని మహిళలపై బెదిరింపులకు దిగారు. విషయం విజయవాడ సెంట్రల్ సిటీ సింగ్‌నగర్ పాయకాపురం, శాంతి నగర్‌లో ఎన్నికల ప్రచారం నిమిత్తం వెళ్లిన సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, నాయకులు చూస్తుండగానే జరిగింది. దీంతో విద్యుత్ సిబ్బందిని ప్రజలు అడ్డగించగా సిపిఎం వారికి అండగా ఉంది. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల నుండి వైసిపి, బిజెపి కుమ్మక్కై ప్రజలపై కరెంటు ఛార్జీలను మోపి పీల్చి పిప్పి చేస్తున్నారన్నారు. కరెంటు భారాలు విపరీతంగా పెంచారన్నారు. జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు ఇదే విధంగా చేస్తే ప్రజలు సరైన బుద్ధి చెప్పారని ఇప్పుడు ఈయన బాదుడు ప్రారంభించారని విమర్శించారు. అదనపు డిపాజిట్లు కట్టించుకోవడం అదనపు కరెంటు వాడుతున్నారని డబ్బులు కట్టమని వేధించడం ప్రారంభించారని దుయ్యబట్టారు. ఇలాంటి దుర్మార్గపు పార్టీలైన మోడీ బిజెపి, టిడిపి, జనసేన, వైసిపిలను ఓడించి సిపిఎంకు ఓటు వేసి అసెంబ్లీకి పంపించాలని కోరారు. అసెంబ్లీతో పాటు పార్లమెంట్‌లో కూడా పోరాడేందుకు గెలిపించి మద్దతు తెలిపాలని కోరారు. అమూల్యమైన ఓటు కమ్యూనిస్టులకు వేయాలని అన్నారు. అదనపు లోడ్ పేరుతో వసూలు చేసే అదనపు భారాలు నిలిపివేయాలని అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు కెశ్రీదేవి జిల్లా కమిటీ సభ్యులు భూపతి రమణారావు కెదుర్గారావు, ఎ.కమల, నగర నాయకులు చింతల శ్రీనివాస్ యంహనుమంతరావు, ఎం.బాబూరావు, ఎస్‌కె.పీరు, సాంబిరెడ్డి, చిన్న తదితరులు పాల్గొన్నారు.



స్థానికులకు అండగా ఉన్న బాబూరావు, తదితరులు

ఎన్నికల నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు

జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్

ప్రజాశక్తి - మైలవరం : ఎన్నికల కమిషనర్ ఆదేశాలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్, మైలవరం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి డాక్టర్ పి.సంపత్ కుమార్ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీకి సంబంధించిన నాయకులు ఎన్నికల నియమావళిని అనుసరించాలన్నారు. ఓటు అడగకూడని టైములో అడిగితే వారిపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ, వైసిపి, కాంగ్రెస్, టిడిపికి చెందిన నాయకులు పాల్గొన్నారు.



రాజకీయ పార్టీ నాయకులతో మాట్లాడుతున్న జెసి సంపత్

పోలీసుల కవాతు



మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా వెస్ట్ డివిజన్ పరిధిలో పోలీసులు బుధవారం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. టూ టౌన్ సిఐ గణేష్ ఆధ్వర్యంలో చిట్టినగర్ సెంటర్ నుంచి కెఎల్.రావు నగర్, రాజీవ్ శర్మ నగర్ వరకు టూ టౌన్ పోలీసులచే ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా టూ టౌన్ సీఐ గణేష్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల దృష్ట్యా విజయవాడ సిపి కాంతిరాణా టాటా ఆదేశాల మేరకు నగరంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగాకుండా తామున్నామంటూ ప్రజలకు భరోసా కల్పించడానికి పారామిలటరీ బలగాలు ఈ కార్యక్రమం నిర్వహించాయి. ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవచ్చన్నారు. పాముల కాలువ దగ్గర త్వర లో చెక్‌పోస్ట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సీఐ గణేష్, వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ దుర్గ శేఖర్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం సిఐ సత్యనారాయణ, టూ టౌన్ ఎస్.ఐలు దేవసుధ, రాజ నరేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళ హత్య కేసులో నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : దాములూరు గ్రామ శివారులో గల పంట కాలువ వద్ద జరిగిన మహిళ హత్య కేసులో నిందితుడిని ఇబ్రహీంపట్నం పోలీసులు అరెస్టు చేసినట్లు ఇబ్రహీంపట్నం సిఐ ముత్యాల సత్యనారాయణ తెలిపారు. ఈ నెల 19న దాములూరు గ్రామ శివారులో గల పంట కాలువ వద్ద ఒక గుర్తు తెలియని మహిళ గాయాలతో మృతిచెంది ఉందన్న సమాచారం మేరకు కేసు దర్యాప్తు ప్రారంభించారు. సిఐ వారి సిబ్బంది తో కలిసి సంఘటన స్థలం చేరుకొని అక్కడ చుట్టుపక్కల వారిని విచారించి, సంఘటనా స్థలంలో ఉన్న ఆధారాలను క్లూస్ టీం సహాయంతో ఆధారాలను సేకరించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని అనుమానితులపై గట్టి నిఘా ఏర్పాటు చేశారు. మృతురాలి వివరాలకు ఒక టీమ్‌ను ఏర్పాటు చేశారు. పశ్చిమ జోన్ ఇన్‌ఛార్జ్ డిసిపి టి.హరికృష్ణ పర్యవేక్షణలో వెస్ట్ డివిజన్ ఎసిపి మురళీకృష్ణ రెడ్డి నేతత్వంలో వారి సిబ్బందితో కలిసి అనుమానితులపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశారు. మృతురాలు మరేమల్ల శోభరాణి (52) భర్త శ్రీనివాసరెడ్డి అని, అని గుర్తించారు. పోలీసుల కథనం ప్రకారం... శోభరాణి 15 సంవత్సరాల క్రితం హైదరాబాద్‌లో జైన్ ప్రవీణ్‌కుమార్ (42) ఇంట్లో పని చేసింది. ఈ క్రమలో ఇద్దరికీ పరిచయం ఏర్పడటంతో ఇద్దరు విజయ వాడలో సహ జీవనం చేశారు. వీరిద్దరూ 2015లో ఉద్యోగ రీత్యా ఇబ్రహీపట్నం వచ్చారు. 5 నెలల నుండి వీరిద్దరు తిరిగి విజయవాడలోని పున్నమిఘాట్‌లో నివసిస్తున్నారు. వీరిద్దరి మధ్య బంగారం గురించి గొడవ జరగడంతో జైన్ ఆమెను దాములూరు గ్రామ శివారుకు కారులో తీసుకెళ్లాడు. అక్కడే పంట కాలువ వద్ద కారు ఆపి జాకీరాడ్‌తో కొట్టి, గొంతు నొక్కి చంపి అక్కడ కాలువలో పడేసి కారులో పారిపోయాడు. కారు జిపిఎస్ సిస్టమ్‌ను కూడా తొలగించాడు. విచారణ సమయంలో జైన్ ప్రవర్తనపై అనుమానం వచ్చిన పోలీసులు జైన్‌ను అదుపులోకి తీసుకుని విచారించి అదుపులోకి తీసుకున్నారు.

'మేము సిద్ధం...మా బూత్ సిద్ధం '

ప్రజాశక్తి - విసన్నపేట : విస్సన్నపేట మండలం పుట్రేల గ్రామం పంచాయతీ వీరరాఘవపురం గ్రామంలో మేము సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కష్ణాజిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ నల్లగట్ల సుధారాణి, మండల జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర్ రెడ్డి, ఎంపిపి పిల్లి మెర్సీ వనజాక్షి రాజేష్, జెసిఎస్ కన్వీనర్ శివబాజీ, సర్పంచ్ కారుమంచి స్వాతి, పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



అధికారులు అదుపులోకి తీసుకున్న ట్రాక్టర్, జెసిబి

అక్రమంగా మట్టి తవ్వకం

ప్రజాశక్తి - విస్సన్నపేట : విసన్నపేట మండలం పుట్రెల గ్రామంలో అనుమతి లేకుండా అక్రమంగా మట్టి తోలకాలను నిర్వహిస్తున్న ట్రాక్టర్‌ను, జెసిబిని రెవెన్యూ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వారికి అందిన సమాచారం మేరకు రెవెన్యూ సిబ్బంది అక్కడికి వెళ్లి ట్రాక్టర్, జెసిబిని పట్టుకుని రుసుము కింద జెసిబికి రూ.వెయ్యి, ట్రాక్టర్‌కి రూ.5 వేలు జరిమానా విధించారు. వాటిని అదుపులోకి తీసుకుమన్నామని తహశీల్దార్ ఎం.సుజాత అన్నారు. తహశీల్దార్ వెంట విఆర్ఒ సునందా, విఆర్ఎ సురేష్ పాల్గొన్నారు.

ఇఫ్తార్ అల్పాహారం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పెద్దమసీదులో రంజాన్ ఇఫార్ సమయంలో ఉపవాసదీక్షలో ఉన్న ముస్లీమ్ సోదరులకు ది న్యూ ఇండియన్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు పి.మీరాహుస్సేన్ ఖాన్, కుటుంబ సభ్యులు కలిసి దీక్షలు విరమించే 300 మంది ముస్లిములకు పండ్లు, స్వీట్లు అందజేశారు. ఈ సంధ్భరంగా మీరాహుస్సేన్ ఖాన్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఉదయం 4గంటల నుండి సాయంత్రం 6:30గంటల వరకు కనీసం మంచినీరు తాగకుండా కఠిన ఉపవాసదీక్షలు చేయడం గొప్పవిషయమన్నారు. ఈ కార్యక్రమం లో మసీదు ముత్తవలి మహమ్మద్ ఖాజా మొహీద్దీన్, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానం హుండీ ఆదాయం రూ.3.78 కోట్లు వచ్చినట్లు దుర్గగుడి ఇఒ.కె.ఎస్.రామారావు తెలిపారు. బుధవారం ఆలయం మహామండపం ఆరో అంతస్తులో హుండీ లెక్కించారు. 25 రోజులకు నగదు: రూ.3,78,72,537లు, కానుకల రూపములో బంగారం: 900 గ్రాములు, వెండి: 7 కేజీల 820 గ్రాములు, హుండీ ద్వారా సమర్పించుకున్నారు. విదేశీ కరెన్సీ ద్వారా యూఎస్ఎ - 3633 డాలర్లు, ఓమన్ - 100 రియాల్స్, యూ.కె - 20 పౌండ్లు, ఆస్ట్రేలియా - 30 డాలర్లు, యూరో - 135 యూరోలు, సింగపూర్ - 138 డాలర్లు, యూఏఈ- 30 దిర్హమ్స్, కువైట్ - 2.5 దినార్, ఖతార్- 104 రియాల్స్, ఇండోనేషియా - 60 రూపాయలు ఆదాయం వచ్చింది. బుధవారం హుండీ లెక్కింపును ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.ఎస్.రామరావు, సహాయ కార్యనిర్వాహణాధికారులు, దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ సిబ్బంది, ఎస్‌పిఎఫ్, వన్‌టౌన్ పోలీసు సిబ్బంది, భవానీ సేవాదారులు పాల్గొన్నారు. ఆన్‌లైన్ హుండీ ద్వారా రూ.1,22,800లు యాత్రికులు చెల్లించుకున్నారు.

హెల్మెట్ ధరించాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ తప్పనిసరిగా వినియోగించాలని వెస్ట్‌జోన్ ట్రాఫిక్ ఎసిపి బి.జనార్ధనరావు హితవు పలికారు. బుధవారం సాయంత్రం గొల్లపూడి 'వై' జంక్షన్ వద్ద ద్విచక్ర వాహన చోదకులకు హెల్మెట్ వినియోగంపై అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్నవారికి జరిమానాలు, కేసులు నమోదు చెయ్యకుండా కేవలం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. మద్యం మత్తులో వాహనాలు నడిపినా రోడ్డు ప్రమాదాలు జరుగుతు న్నాయన్నారు. భవానీపురం సెక్టార్ సిఐ బి.వెంకటేశ్వరరావు, ఆర్ఎస్ఐ శివరామకృష్ణ, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

పరిహారం ఎప్పుడు అందేనో..?

- నాలుగు నెలలుగా రైతన్నల ఎదురుచూపు
- నేటికీ విడుదల కానీ మిచౌంగ్ తుపాను నష్టపరిహారం



మిచౌంగ్ తుఫాన్ కారణంగా నేలకొరిగిన పంట పొలాలు (ఫైల్)

ప్రజాశక్తి-పెడన : ఆరుగాలం కష్టించి పంటను పండించి అందరికీ ఆహారాన్ని సద్వినియోగం పరిచే రైతన్న పరిస్థితి దీన స్థితికి చేరింది. ప్రభుత్వాన్నించే అరకొర ఆర్థిక సహాయం కోసం హరులు చాచి ఎదురుచూడాల్సిన దౌర్భాగ్యం ఎదురయింది. నియోజకవర్గ పరిధిలోని గూడూరు, పెడన, బంటుమిల్లి, కత్తివెన్ను మండలాల్లో 13 వేల 980 మంది రైతులకు మించింగ్ తుఫాను కారణంగా 16 కోట్ల రూపాయలు నష్టం వాటిల్లింది. అయితే నేటికీ నష్టపరిహారం అందకపోవడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. అధికారులు రికార్డులు ప్రకారం గూడూరు మండలంలోని 4,567 మంది రైతులకు 2970 వరి పంట పూర్తిగా పాడైపోయింది. వీరందరికీ నష్టపరిహారం నిమిత్తం నాలుగు కోట్ల 93 లక్షలు చెల్లించాల్సి ఉంది. అలాగే పెడన మండలంలోని 6,736 రైతులకు చెందిన 4000 హెక్టార్లలో పంట నష్టం పూర్తిగా వాటిల్లింది. దీంతో ఆరు కోట్ల80 లక్షలు పైగా నష్టం వాటిల్లినట్టు అధికారులు రికార్డులు చెబుతున్నాయి. అలాగే బంటుమిల్లి మండలంలో 510 హెక్టార్లలోను 2942 మంది రైతులకు రూ. 3 కోట్ల 80 లక్షలు,అదే విధంగా కత్తివెన్ను మండలంలోని 803 మంది రైతులకు 66 లక్షల 70 వేల రూపాయలు నష్టపరిహారం కింద ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది. అయితే గత రెండు నెలల నుంచి సంబంధిత వ్యవసాయ అధికారులు త్వరలోనే ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం చెల్లిస్తుందని, వాటికి సంబంధించిన సర్వే నంబర్లు, రైతుల బ్యాంక్ అకౌంట్లు రైతు భరోసా కేంద్రాల వద్ద నమోదు చేసుకున్నారు. కానీ నేటికీ ఒక రైతు కూడా అకౌంట్లో నగదు జమ కాలేదు. మరోవైపు ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో నష్టపరిహారం రైతులకు అందని ద్రాక్షల మారిందని పలువురు ఆందోళన చెందుతున్నారు.

పరిహారం వెంటనే చెల్లించాలి

రైతు సంఘ జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు



గత నాలుగున్నర ఏళ్లుగా ఈ ప్రభుత్వం రైతులపై సీత కన్నేసింది. పంట, మురుగు కాలువలు మరమ్మతుల్లోనూ అలాగే రబీ పంట కు నీరు ఇవ్వవడంలోనూ పూర్తిగా విఫలమైంది. మించింగ్ తుఫాన్ కారణంగా రైతన్న నష్టపోయి నాలుగు నెలలైనా నేటికీ పరిహారం చెల్లించకపోవడం దురదష్టకరం.



మాట్లాడుతున్న దేవమణి

ఉపాధ్యాయుడు ఐజక్ చిరస్మరణీయుడు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : ఉపాధ్యాయ వత్తిలో ఉండి ఎంతో మంది విద్యార్థుల భవితవ్యానికి బంగారు బాటలు వేసిన ఉపాధ్యాయుడు రావెల ఐజాక్ చిరస్మరణీయుడని బందరు పార్లమెంటు బిఎస్పి పార్టీ అభ్యర్థిని దేవరపల్లి దేవమణి అన్నారు. బుధవారం దేవరపల్లిలో ఐజాక్ గృహం వద్ద కుమారులు రమేష్ బాబు, కిషోర్‌బాబు ఏర్పాటు చేసిన ఆదరణ కూడికలో ఆమె పాల్గొని మాట్లాడారు. మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు, జడ్పిటిసి జొన్నల రామ్మోహన్ రెడ్డి, గుడివాడ నిరంజని, దేవరపల్లి బాబురావు, వల్లభాపురం అబ్రహం, చోరగుడి జోసఫ్ తదితరులు పాల్గొని మాట్లాడారు. ఐజాక్ ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమందిని తీర్చిదిద్ది, ఉపాధ్యాయ వత్తికి వన్నె తెచ్చి ఎంతోమంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దిన వ్యక్తి ఐజాక్ అని కొనియాడారు.

నైపుణ్యతే ఉపాధికి గేటురాయి

- జాతీయ సాంకేతిక శిక్షణ, పరిశోధన సంస్థ చైర్మన్ ఆచార్య కుమార్



ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : సాంకేతిక రంగంలో ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, విద్యార్హత తో పాటు నైపుణ్యం కలిగిన వారిని అవకాశాలు వరిస్తాయని జేఎన్‌టియూకె మాజీ ఉపకులపతి, జాతీయ సాంకేతిక శిక్షణా, పరిశోధక సంస్థ (చెన్నై) చైర్మన్ ఆచార్య విఎస్ ఎస్ కుమార్ పేర్కొన్నారు. బుదవారం కష్ణా విశ్వవిద్యా లయం ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథి పాల్గొని మాట్లాడుతూ సాంకేతిక రంగంలో రోజురోజుకీ శరవేగంగా మార్పులు చోటు చేసుకుంటున్న తరుణంలో అవకాశాలను అందిపుచ్చుకోవాలి అంటే నైపుణ్యత అవసరం అన్నారు. విద్యార్థులకు, యువతలో నైపుణ్యాభివద్ధి పెంపొందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రకాల కార్యక్రమాలను అమలు చేస్తున్నాయన్నారు. కష్ణా విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి మాట్లాడుతూ మన దేశానికి చెందిన విద్యార్థులు విదేశాలలో మంచి అవకాశాలు పొందుతున్నారని, ఆ దిశగా మన విద్యార్థులు ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు, అమెరికాలో వ్యాపారవేత్త గా స్థిరపడిన కష్ణా జిల్లా వాసి అంకయ్య చౌదరి, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు ఆచార్య సుందర కష్ణ, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

నేడు మోటూరులో నారా భువనేశ్వరి పర్యటన

ప్రజాశక్తి-గుడివాడరూరల్: నిజం గెలవాలి యాత్ర లో భాగంగా గురువారం గుడివాడ మండలం మోటూరులో టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పర్యటిస్తారని తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ వెనిగళ్ళ రాము పేర్కొన్నారు. మోటూరులో ఇటీవల చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక మతి చెందిన బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తారని ఆయన తెలిపారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

వేతనాలు పెంచాలని పారిశుధ్య కార్మికుల ధర్నా



ప్రజాశక్తి-ఉయ్యూరు : గండిగుంట గ్రామ సచివాలయ పరిధిలో పారిశుధ్యకార్మికులకు కనీసవేతనం నెలకు రూ. 15వేల ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బి రాజేశ్ డిమాండ్ చేశారు. పారిశుధ్య కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం గ్రామ సచివాలయం వద్ద కొద్దిసేపు కార్మికులు ధర్నాచేసి అనంతరం అంబే డ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ చాలీ చాలని వేతనాలతో పారిశుధ్యం పనులు చేస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నారని, ప్రా ణాలు సైతం లెక్కచేయక పనులుచేస్తుంటే టెండర్ ఏజెన్సీ ద్వారా కేవలం రూ. 6 వేలు వేతనం చెల్లించడం దుర్మార్గమన్నారు. జీవో నంబరు ఒకటి ప్రకారం కనీస వేతనం రూ. 15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నా యకులు రంగమ్మ, శ్రీను, చెల్లయ్య, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డ ఇఒపిఆర్‌డి బదిలీకి సిఫార్సు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఇటీవల ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న అవనిగడ్డ ఈవోపీఆర్డి పి శైలజ కుమారిని బదిలీ చేయాలంటూ కలెక్టర్కు సిఫారసు చేసినట్లు నియోజకవర్గ ఎన్నికల నిర్వహణ అధికారి జి బాలసుబ్రమణ్యం చెప్పారు. ఈవోపీఆర్డిగా ఆమె ఐదేళ్లుగా ఈ ప్రాంతంలో పనిచేస్తూ అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ తెలుగుదేశం నాయకులు చేసిన ఫిర్యాదు పై మోపిదేవి ఎంపీడీవో కే శ్రీనివాసరావు విచారణ చేశారని ఆర్వో బాలసుబ్రమణ్యం తెలిపారు.



వెంకటస్వామి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి వెంకటస్వామి విశేష కృషి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, విద్యా వికాసానికి నిరంతరం కషిచేసిన మహనీయుడు అప్పారి వెంకటస్వామి అని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి కనకారావు కొనియాడారు. బుధవారం అవనిగడ్డ యుటిఎఫ్ కార్యాలయం వద్ద యుటిఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి కీర్తిశేషులు అప్పారి వెంకటస్వామి వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కనకారావు మాట్లాడుతూ వెంకటస్వామి 14 సంవత్సరాల సర్వీసు ఉండగా వాలంటరీ రిటైర్మెంట్ ప్రకటించి సంస్థ అభివద్ధికి శ్రమించారన్నారు. ఈ సందర్భంగా తొలుత అప్పారి వెంకటస్వామి చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల శాఖ అధ్యక్షులు కే జీవేంద్రరావు, గౌరవాధ్యక్షులు పివి ఆంజనేయులు, సింహాద్రి శ్రీనివా సరావు, కార్యదర్శి ఏ సంధ్యారాణి, కే రాజశేఖర్, కొల్లూరి శ్రీనివా సరావు, మోపిదేవి మండల ప్రధాన కార్యదర్శి ఎన్ ఎన్ స్వామి, కోడూరు మండల శాఖ అధ్యక్షులు కొండవీటి అశోక్ పాల్గొన్నారు.

1 నుంచి ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు పూర్తిచేసిన విద్యార్థిని, విద్యార్థు లకు స్థానిక ఏ ఏఎన్ఎం అండ్ వివిఆర్ఎస్ ఆర్ పాలిటెక్నిక్ లో ఉచిత పాలిసెట్ కోచింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎన్ రాజశేఖర్ తెలిపారు. ఏప్రిల్ 1వ తేదీ నుండి 27 వరకు సుదీర్ఘ అనుభవం కలిగిన అధ్యాపకులచే శిక్షణ అందిస్తామని తెలిపారు. కోచింగ్ తీసుకునే విద్యార్థిని, విద్యార్థులు ఏప్రిల్ 1వ తేదీ లోపు కలర్ పాస్పోర్ట్ సైజ్ ఫోటో, ఎస్ ఎస్ సి హాల్ టికెట్ జిరాక్స్ తో కాలేజీకి వచ్చి తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు కోఆర్డినేటర్ సీనియర్ లెక్చరర్ ఇన్ ఇంగ్లీష్ కొడాలి శరత్ బాబు, సెల్ నెంబర్ 7997508931 సంప్రదించవలసిందిగా కోరారు. ఈ కోచింగ్ ద్వారా పాలీసెట్ ఎంట్రన్స్ ఎగ్జామ్ లో మంచి ర్యాంక్లు సాధించి పేరొందిన పాలిటెక్నిక్ కాలేజీల్లో సీట్లు సాధించ వచ్చుని ఆయన తెలిపారు.

కొండాలమ్మ దేవస్థానం హుండీ ఆదాయం రూ.30.53 లక్షలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో వేచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహిం చారు. గోడపర్రు గ్రూప్ దేవస్థానం కార్యనిర్వహణాధికారి సిహెచ్ వి సుబ్రహ్మణ్యం తనిఖీ అధికారి గా పాల్గొనగా గుడ్లవలేరు పోలీస్ సిబ్బంది సమక్షంలో హుండీలు తెరచి లెక్కించారు. 64 రోజులకు గాను రూ 30,53,464 వచ్చినట్లు తెలిపారు. వీటిలో నోట్లు రూ 29,11,125, చిల్లర ద్వారా రూ 1,42,339 వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు, సేవా సమితి, దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



హుండీలు లెక్కిస్తున్న సిబ్బంది

పోతినకు మొండిచేయి

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నార్థకంగా మారింది. మరోవైపు ఈ సీటు కోసం టిడిపి తరుపున ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంఎల్‌సి బుద్ధా వెంకన్న, మాజీ ఎంఎల్‌ఎ జలీల్ ఖాన్, సీనియర్ నేతలు నాగూల్ మీరా, ఎంఎస్ బేగ్ తీవ్ర ప్రయత్నాలు చేశారు. కానీ వీరిని కూడా పక్కన పెట్టి బిజెపికి కేటాయించడంపై తీవ్ర అసంతృప్తిగి గురయ్యారు. ముస్లిం మైనారిటీలు ఎక్కువగా ఉన్న విజయవాడ పశ్చిమ స్థానాన్ని బిజెపికి కేటాయించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈనేపథ్యంలో ముస్లిములు కూడా పార్టీలకతీతంగా వ్యతిరేకించే అవకాశం ఉందని స్థానిక నేతలు చర్చించుకుంటున్నారు. సుజనా చౌదరి స్వస్థలం ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్ల గ్రామం. గతంలో ఆయన టిడిపి నుంచి రాజ్యసభ ఎంపిగాను, ఎన్‌డిఎలో సైన్స్ టెక్నాలజీ సహాయ మంత్రిగాను పని చేశారు. తర్వాత ఆయన టిడిపిని వీడి బిజెపిలో చేరారు. తొలుత ఆయన విజయవాడ, ఏలూరు ఎంపి సీటు కోసం ప్రయత్నించినట్లు తెలిసింది.

IN THE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA
O.S.No.733/2020 in E.P. No. 112/2023

Between:
Chaitanya Kumar Garikapati, S/o. Garikapati Venkata Ram Prasad, R/o. TF 3-52-1/9-4, Surya Towers, NTR Colony, Gunadala, Vijayawada, Krishna Dist. ... DHR

AND

Kondeti Ram Babu, S/o. Kondeti Ankal Babu, D.No. 22-76/13, Flat No. GF-1, Sri Venkateswara Nilayam, Sub Station Road, Beside HP Petrol Bunk, Bellam Vari Veedhi, Macharam Road, Vijayawada. ... JDR

పై నెంబరు ఇ.పి.లో జేడీఆర్ తాలూకు జప్తు కాబడిన స్థిరాస్తిని వెంకటేశ్వర నిలయం, ప్లాట్ నెం. జి-1, గ్రౌండ్ ఫ్లోర్ మరియు ప్లింతేరియా 710 చ.గ., కామన్ ఏరియా 50 చ.గ., పార్కింగ్ ఏరియా 100 చ.గ., ప్లాన్ నెం.3/1996/విజేఏలో సర్వే నెం.83/1 ప్రసాదంపాడు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, విజయవాడ రూరల్ మండలం, గుణదల ఎస్.ఆర్.ఓ విజయవాడ జేడీఆర్ తాలూకు జప్తు కాబడిన స్థిరాస్తిని సేల్ చేయుటకు పై నెంబరు ఇ.పి. దాఖలు చేసి యున్నారు. సదరు విషయములో మీకు యెట్టి అభ్యంతరములు ఉన్నయెడల తెలుపుకునే నిమిత్తం ది.11-4-2024వ తేదీకి వాయిదా అయియున్నది. కావున మీరు స్వయముగా లేక న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///

వాయిదా తేది: 11-04-2024

Gousia Pyari
Advocate for DHR

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు: మార్కాపురం
ఐ.పి.నెం:23/2023

దూదేకుల నాగూర్‌వలి .... పిటీషనర్

వర్సెస్

కారుమంచి చిన్న కాశయ్య మరియు వగైరాలు .... రెస్పాండెంట్లు

టు,
(ఆర్3) ఆకుముల్ల ఖాజాబి
భర్త: ఖాశిం, వయసు: 26 సం॥
నివాసం: భవానిపురం, పోలేరమ్మ గుడి ఎదురుగా చర్చి సెంటరు దగ్గర, విజయవాడ సిటీ, కృష్ణా జిల్లా.

పై నెంబరు ఇన్‌సాల్వెన్సి పిటీషన్‌ను పిటిషనర్ ఇన్‌సాల్వెంట్‌గా డిక్లెర్ చేయమని మీపై మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో దరఖాస్తు దాఖలు చేసినందున సదరు పిటీషన్‌లో మీరు పై కోర్టులో తేదీ: 11-04-2024న ఉదయం 10:30 గంటలకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

ఇట్లు
మొఘల్ అన్వర్‌బేగ్
పిటీషనర్ తరపు న్యాయవాది
మార్కాపురం,
సెల్: 9492124633.

PRABHAS COLLEGE OF EDUCATION

(Recognised by NCTE. Permitted by Govt.of A.P., Affiliated to Krishna University)
Kedareswarapet, Vijayawada-520003
Ph: 0866 2533839, Cell:9440157676

Applications are invited from eligible candidates for admission in to B.Ed. Course in Spot (Under Convener Quota) and Category-B seats for **2023-24** in Social Studies, Biological Sciences, Mathematics, Englisg and Physical Scielces. *Application are available in our office.

Last Date for the receipt of Applications:03-04-2024

SECRETARY &CORRESPONDENT.

SATYA COLLEGE OF EDUCATION

(Non Minority & Unaided Institution)
(Sponsored By sri sai satya Educational service society)
(Recognised by NCTE. SRC, Approved Govt.of A.P., Affiliated to Krishna University)
TIRUVURU- NTR Dist, A.P. - 521235,
Ph.No: 08673-251898, 9908444125,9912264678.

ADMISSION NOTIFICATION

B Category seats and Leftover Convenor quota seats in B.Ed.Course.

Applications are invited from eligible candidates for admission in to B.Ed. Course (Regular) Under B Category and **left over Convenor** quota seats for the academic year **2023-2024** for the following methodologies. College intake **100** seats.

1)Mathematics. 2)Physical Science. 3)Biological Science. 4) Social Sciences. 5) English.

Application form can be obtained from the principal office between10.00. AM to 4.30.PM on all working days from **30-03-2024 to 03-04-2024.**The filled-in application shall reach the office of the Principal by post/person on or before 4.30PM on **03-04-2024.**

Publication of Merit List: **04-04-2024.**

Tiruvuru **Sd./-**
28-03-2024. **SECRETARY & CORRESPONDENT.**

గ్రామ పంచాయతీ, చందాపురం

ఆర్‌ఓసి నెం. **తేదీ 22-3-2024**

టెండర్ ప్రకటన

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ మండలం చందాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు 2024-25 సం. నకు కాంట్రాక్టు లేబర్ పద్ధతి పై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు గాను ది. 30-3-2024 వ తేదీన ఉదయం 12.00 గం. లకు సీల్డు టెండర్లు స్వీకరించ బడును. అదే రోజు మద్యాహ్నం గం. 3.00.ని.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. పూర్తి వివరాలు ఆఫీసు పని వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని పేరు	కాలపరిమితి	ధరావత్తు
1.	మంచి నీటి నిర్వహణకు ఒకరు	01-4-2024 నుండి 31-3-2025 వరకు	రూ. 1000/-
2.	వీది విద్యుత్ దీపాలు నిర్వహణ ఒకరు	01-4-2024 నుండి 31-3-2025 వరకు	రూ. 1000/-

గమనిక. 1. గతంలో గ్రామ పంచాయతీ లో పని చేసిన వారికి ప్రాధాన్యత.
2.గ్రామ పంచాయతీ నిధులు నిల్వ బట్టి వేతనాలు చెల్లింపులు చేయబడును
3.టెండర్లు నిర్వహణ లేదా రద్దు చేయుటకు గ్రామ పంచాయతీ కి పూర్తి అధికారం కలదు.
4.పైన తెలిపిన పనులే కాకుండా పంచాయతీ కి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

చిరుమామిళ్ళ చందన, సర్పంచ్, చందాపురం గ్రామ పంచాయతీ.

ఏలూరి. కరుణ, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ చందాపురం.

గ్రామ పంచాయతీ, అడవిరావులపాడు

ఆర్‌ఓసి నెం. **తేదీ. 22-3-2024**

టెండర్ ప్రకటన

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ మండలం అడవిరావులపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు 2024-25 సం. నకు కాంట్రాక్టు లేబర్ పద్ధతి పై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు గాను ది.30-3-2024వ తేదీన ఉదయం 11.00 గం. లకు సీల్డు టెండర్లు స్వీకరించ బడును. అదే రోజు మద్యాహ్నం గం. 2.00.ని.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. పూర్తి వివరాలు ఆఫీసు పని వేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని పేరు	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుధ్య పనులు నిర్వహణకు ఒకరు	01-4-2024 నుండి 31-3-2025 వరకు	రూ. 1000/-
2.	వీది విద్యుత్ దీపాలు నిర్వహణ ఒకరు	01-4-2024 నుండి 31-3-2025 వరకు	రూ. 1000/-

గమనిక. 1.గతంలో గ్రామ పంచాయతీ లో పని చేసిన వారికి ప్రాధాన్యత.
2.గ్రామ పంచాయతీ నిధులు నిల్వ బట్టి వేతనాలు చెల్లింపులు చేయబడును
3.టెండర్లు నిర్వహణ లేదా రద్దు చేయుటకు గ్రామ పంచాయతీ కి పూర్తి అధికారం కలదు.
4.పైన తెలిపిన పనులే కాకుండా పంచాయతీ కి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

సూరా వెంకట నరసమ్మ, సర్పంచ్, అడవిరావులపాడు గ్రామ పంచాయతీ.

ఏలూరి. కరుణ, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ అడవిరావులపాడు.

గ్రామ పంచాయతీ, మునగచర్ల

ఆర్‌ఓసి నెం. **తేదీ. 22-3-2024**

టెండర్ ప్రకటన

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ మండలం మునగచర్ల గ్రామ పంచాయతీ కార్యాలయం నందు 2024-25 సం. నకు కాంట్రాక్టు లేబర్ పద్ధతి పై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు గాను ది. 30-3-2024 వ తేదీన ఉదయం 12.00 గం. లకు సీల్డు టెండర్లు స్వీకరించ బడును. అదే రోజు మద్యాహ్నం గం. 2.30.ని.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. పూర్తి వివరాలు ఆఫీసు పని వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని పేరు	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుధ్య పనులు నిర్వహణకు ఒకరు	01-4-2024 నుండి 31-3-2025 వరకు	రూ. 1000/-
2.	వీది విద్యుత్ దీపాలు నిర్వహణ ఒకరు	01-4-2024 నుండి 31-3-2025 వరకు	రూ. 1000/-

గమనిక. 1. గతంలో గ్రామ పంచాయతీ లో పని చేసిన వారికి ప్రాధాన్యత.
2.గ్రామ పంచాయతీ నిధులు నిల్వ బట్టి వేతనాలు చెల్లింపులు చేయబడును
3.టెండర్లు నిర్వహణ లేదా రద్దు చేయుటకు గ్రామ పంచాయతీ కి పూర్తి అధికారం కలదు.
4.పైన తెలిపిన పనులే కాకుండా పంచాయతీ కి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

పొంగులూరి నరసింహయ్య, సర్పంచ్, మునగచర్ల గ్రామ పంచాయతీ.

ఏలూరి. కరుణ, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ మునగచర్ల,

గ్రామ పంచాయతీ, కొండూరు

ఆర్‌ఓసి నెం. **తేదీ. 22-3-2024**

టెండర్ ప్రకటన

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ మండలం కొండూరు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు 2024-25 సం. నకు కాంట్రాక్టు లేబర్ పద్ధతి పై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు గాను ది. 30-3-2024 వ తేదీన ఉదయం 12.00 గం. లకు సీల్డు టెండర్లు స్వీకరించ బడును. అదే రోజు మద్యాహ్నం గం. 2.30.ని.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. పూర్తి వివరాలు ఆఫీసు పని వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని పేరు	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుధ్య పనులు నిర్వహణకు ఒకరు	01-4-2024 నుండి 31-3-2025 వరకు	రూ. 1000/-
2.	వీది విద్యుత్ దీపాలు నిర్వహణ ఒకరు	01-4-2024 నుండి 31-3-2025 వరకు	రూ. 1000/-

గమనిక...1. గతంలో గ్రామ పంచాయతీ లో పని చేసిన వారికి ప్రాధాన్యత.
2.గ్రామ పంచాయతీ నిధులు నిల్వ బట్టి వేతనాలు చెల్లింపులు చేయబడును.
3.టెండర్లు నిర్వహణ లేదా రద్దు చేయుటకు గ్రామ పంచాయతీ కి పూర్తి అధికారం కలదు.
4.పైన తెలిపిన పనులే కాకుండా పంచాయతీ కి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

కొర్రపాటి అచ్చారావు, సర్పంచ్, కొండూరు గ్రామ పంచాయతీ.

దేవర రాణి, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ కొండూరు.

గ్రామ పంచాయతీ, మాగల్లు

ఆర్‌ఓసి నెం. **తేదీ. 22-3-2024**

టెండర్ ప్రకటన

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ మండలం మాగల్లు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు 2024-25 సం. నకు కాంట్రాక్టు లేబర్ పద్ధతి పై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు గాను ది. 30-3-2024 వ తేదీన ఉదయం 12.00 గం. లకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదే రోజు మద్యాహ్నం గం. 2.30.ని.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. పూర్తి వివరాలు ఆఫీసు పని వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని పేరు	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుధ్య పనులు నిర్వహణకు ఒకరు	01-4-2024 నుండి 31-3-2025 వరకు	రూ. 1000/-
2.	వీది విద్యుత్ దీపాలు నిర్వహణ ఒకరు	01-4-2024 నుండి 31-3-2025 వరకు	రూ. 1000/-
3.	మంచినీటి నిర్వహణ ఒకరు	01-4-2024 నుండి 31-3-2025 వరకు	రూ.1000/-

గమనిక. 1. గతంలో గ్రామ పంచాయతీ లో పని చేసిన వారికి ప్రాధాన్యత.
2.గ్రామ పంచాయతీ నిధులు నిల్వ బట్టి వేతనాలు చెల్లింపులు చేయబడును.
3.టెండర్లు నిర్వహణ లేదా రద్దు చేయుటకు గ్రామ పంచాయతీ కి పూర్తి అధికారం కలదు.
4.పైన తెలిపిన పనులే కాకుండా పంచాయతీ కి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

గుంటి ఆషాజ్యోతి, సర్పంచ్, మాగల్లు గ్రామ పంచాయతీ.

దేవర రాణి, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ మాగల్లు.

ST.THOMAS COLLEGE OF EDUCATION

(Non Minority & Unaided Institution)
(Sponsored By ST.Thomas Educational society)
(Recognised by NCTE. SRC,Approved Govt.of A.P., Affiliated to Krishna University)
TIRUVURU- NTR DISTRICT,A.P.-521235,
Ph.No: 9440158670

ADMISSION NOTIFICATION

B Category seats and Leftover Convenor quota seats in B.Ed.Course.

Applications are invited from eligible candidates for admission in to B.Ed. Course (Regular) Under B Category and **leftover Convenor** quota seats for the academic year **2023-2024** for the following methodologies. College intake **100** seats.

1)Mathematics. 2)Physical Science. 3)Biological Science. 4) Social Sciences. 5) English.

Application form can be obtained from the principal office between10.00. AM to 4.30.PM in all working days from **30-03-2024 to 03-04-2024.**The filled-in application shall reach the office of the Principal by post/person on or before 4.30PM on **03-04-2024.**Publication of Merit List: **04-04-2024.**

Tiruvuru **Sd./-**
28-03-2024. **SECRETARY & CORRESPONDENT.**

SRI SIDDHARTHA B.Ed. COLLEGE

(Non Minority & Unaided Institution)
(Sponsored By sri Siddhartha Educational society)
(Recognised by NCTE. SRC,Approved Govt.of A.P., Affiliated to Krishna University)
Vissannapeta, NTR (Dist), A.P. Ph: 9848153709,9490286616.

ADMISSION NOTIFICATION

B Category seats and Leftover Convenor quota seats in B.Ed.Course.

Applications are invited from eligible candidates for admission in to B.Ed. Course (Regular) Under B Category and **leftover Convenor** quota seats for the academic year **2023-2024** for the following methodologies. College intake **50** seats.

1)Mathematics. 2)Physical Science. 3)Biological Science. 4)Social Sciences. 5) English.

Application form can be obtained from the principal office between10.00. AM to 4.30.PM in all working days from **30-03-2024 to 03-04-2024.**The filled-in application shall reach the office of the Principal by post/person on or before 4.30PM on **03-04-2024.**

Publication of Merit List: **04-04-2024.**

Vissannapeta **Sd./-**
28-03-2024 **SECRETARY &CORRESPONDENT.**

PRATIBHA COLLEGE OF EDUCATION

(Non Minority & Unaided Institution)
(Sponsored by Prathiba Educational society)
(Recognised by NCTE. SRC,Approved Govt.of A.P., Affiliated to Krishna University)
TIRUVURU- NTR DISTRICT-521235,
Ph.No: 9885089911.
Website:www.prathibhaeducation.com

ADMISSION NOTIFICATION

B Category seats and Leftover Convenor quota seats in B.Ed.Course.

Applications are invited from eligible candidates for admission in to B.Ed. Course (Regular) Under B Category and leftover Convenor quota seats for the academic year **2023-2024** for the following methodologies.College intake **50** seats.

1)Mathematics. 2)Physical Science. 3)Biological Science. 4) Social Sciences. 5) English.

Application form can be obtained from the principal office between10.00. AM to 4.30.PM in all working days from **30-03-2024 to 03-04-2024.**The filled-in application shall reach the office of the Principal by post/person on or before 4.30PM on **03-04-2024.**

Publication of Merit List: **04-04-2024.**

Tiruvuru **Sd./-**
28-03-2024 **SECRETARY & CORRESPONDENT**

ఎన్‌డిఎకు వేసే ప్రతిఓటు దేశానికి ప్రమాదకరం

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావు



మాట్లాడుతున్న వై. వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి అంటే ఎన్‌డిఎ కూటమిని ఓడించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం మచిలీపట్నం సిపిఎం నగర కమిటీ విస్తత స్థాయి సమావేశం పార్టీ కార్యాల యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్‌డిఎకు వేసే ప్రతి ఓటు దేశానికి ప్రమాదక రమని అన్నారు. దేశంలో ప్రజల మధ్య కుల మతాల మధ్య చిచ్చుపెట్టి మరోసారి అధికారం లోకి రావాలని ప్రయత్నం చేస్తున్న బిజెపిని ఓడించాలంటే దాని కుట్రలు ప్రతిఒక్కరూ తెలుసు కోవాలన్నారు. ప్రత్యేక హెూదా, విభజన హామీలు అమలు చేయని బిజెపితో టిడిపి, జనసేన ఎందుకు జత కట్టాయే ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఆదాని, అంబానీల కోసం ప్రభుత్వ రంగ సంస్థలను తాకట్టు పెడుతున్న బిజెపిని ఓడించేందుకు ప్రజల సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం రానున్న ఎన్నికలలో ఇండియా వేదికలో గల పార్టీలతో రాష్ట్రంలో సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ తో పాటు కలిసివచ్చే పార్టీలతో ఎన్నికలలో పోటీ చేస్తున్నామని, కాబట్టి రానున్న ఎన్నికల్లో ఇండియా వేదిక కూటమికి ఓట్లు వేసి దేశంలో రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై నరసింహారావు , పట్టణ కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం, పార్టీ సీనియర్ నాయకులు కొడాలి శర్మ తదితరులు పాల్గొన్నారు.



మౌలిక వసతులు కల్పించాలని నిరసన

ప్రజాశక్తి-గుడివాడరూరల్: టిడ్కో కాలనీని అభివృద్ధి చేయాలని కోరుతూ టిడ్కో వైఎస్సార్ కాలనీ అభివృద్ధి కమిటీ అద్వర్యంలో వైఎస్ఆర్ కాలనీలో నినాదాలు ఇస్తూ సి96 బ్లాక్ నుండి వాటర్ ట్యాంక్ వరకు బుధవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం వాటర్ ట్యాంక్ వద్ద నిరసన నిర్వహించారు. ఈ నిరసనలో కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షురాలు ఆర్.సంగమ్మ, కమిటీ.కార్యదర్శి బి.అరుణ, ఉపాధ్యక్షురాలు ఎమ్.దుర్గ, సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్.సి.పి.రెడ్డి, ఐద్వా కార్యదర్శి రజని, పి.వీరమ్మ, సిఐటియు .నాయకులు ప్రభుదాసు, పోరాట కమిటీ నాయకులు బి.వి.శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు వి.మాధవి, ఆర్.శివరాం ప్రసాద్, ఎమ్.నాగేశ్వరరావు, పావని, పార్వతి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెనిగండ్ల రాము

వెనిగండ్ల రాము పర్యటన


ప్రజాశక్తి - గుడివాడ : టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము బుధవారం స్థానిక 32వ వార్డులో పర్యటించారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు. జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్‌లు కలసి ఇంటింటికి వెళ్ళి టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టిడిపి, జనసేన నాయకులు గోర్జి సత్యనారాయణ, లింగం ప్రసాద్, మజ్జి శ్రీనివాసరావు, సత్యప్రసాద్, గొర్ల పాండురంగారావు, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం మండలం ఎన్ గొల్లపాలెం పంచాయతీ సింహాచలంలో బుధవారం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి కొల్లు రవీంద్ర పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు పంపిణీ చేస్తూ గ్రామదర్శిని కార్యక్రమంలో పాల్గొని ప్రతి కుటుంబాన్ని పలకరించారు. సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కాగిత వెంకటేశ్వ రరావు, గల్లా తిమోతి, కాగిత గోపాలరావు, లంకే నారాయణ ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామన్నపేటలో శంఖారావం

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం రామన్న పేట గ్రామంలో పెడన నియోజకవర్గం తెలుగుదేశం జనసేన బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ సతీమణి కాగిత శిరీషగురువారం పర్యటించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ శంఖారావం సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గోపి నాగబాబు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ఎన్ ఏ బేగ్, మాజీ ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు, పోతన స్వామి, సాయిరాం, శయన సోమయ్య, పోతుల రాము తదితరులు పాల్గొన్నారు.



చంద్రబాబుపై కక్షతోనే కేసులు : భువనేశ్వరి



మృతుడి కుటుంబసభ్యులకు చెక్కు అందిస్తున్న భువనేశ్వరి

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : చంద్రబాబునాయుడు మీద కక్షతో ప్రభుత్వం కేసులు పెట్టిందని, టీడీపీ పెట్టిన సంక్షేమపథకాలనూ అపి వేశారని ఆయన సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. చంద్రబాబునాయుడు అరెస్టుతో మతి చెందిన కుటుంబాల పరామర్శిస్తున్న భువనేశ్వరి బుధవారం రాత్రి బాపులపాడు మండలం బిళ్లనపల్లిలో పర్యటించారు. మతి చెందిన టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎదురువాడ కిరణ్ కుటుం బసభ్యులను, ఎదురువాడ బసవరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం భువనేశ్వరి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మీద చాలా ప్రభుత్వాలు కేసులు వేసినా నిరూపించలేక పోయాయని, అదీ ఆయనలోని నిజాయితీ అన్నారు. స్కిల్ డవలప్మెంట్ గురించి మాటా డుతూ 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి రూ.27కోట్లు ఆయనకు అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, కొనకళ్ల నారాయణరావు, టీడీపీ రాష్ట్ర జిల్లా నాయకులు చిరుమామిళ్ల సూర్యం, మూల్పూరి సాయికళ్యాణి, ఆళ్ల గోపాలకష్ణ తదితరులు పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-పెదపారుపూడి : మండలంలోని వానపాముల గ్రామానికి చెందిన కొండేటి స్వామియేలు ఇటీవల మతి చెందిన విషయం తెలుసుకున్న ఎన్డీఏ కూటమి పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా మతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసి ముక్కు రాంబాబు, నాయకులు మెండెం దాసు, జాజుల రమేష్ కూచిపూడి సుబ్బయ్య పాల్గొన్నారు.

పరిశ్రమల ఏర్పాటుకు పోత్సాహం

- డిసిసి జిల్లాస్థాయి సమీక్షలో కలెక్టర్ పి. రాజాబాబు



మాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజాబాబు

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : జిల్లాలో చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేం దుకు ఎంఎస్ఎంఈ కింద రుణాలు మంజూరు చేసి, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించుటకు బ్యాంకర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు సూచించారు. బ్యాంకర్లతో జిల్లా సంప్రదింపుల కమిటీ (డిసిసి) జిల్లాస్థాయి సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షత బుధవారం కలెక్టరేట్లో స్పందన మీటింగ్ హాల్లో నిర్వహించారు. జిల్లాలో వార్షిక రుణ ప్రణాళిక అమలులో భాగంగా 2023-24 ఆర్థిక సంవత్సరలో 31.12.2023 నాటికి జిల్లాలో వ్యవసాయ రంగంలో ఖరీఫ్ లో రు.5017 కోట్ల రూపాయల రుణ మంజూరు లక్ష్యానికి రు.5378 కోట్ల రూపాయలు రుణాలు మంజూరు చేయగా, రబీలో రు.4087 కోట్ల రూపాయల రుణ మంజూరు లక్ష్యానికి రు.6653 కోట్ల రూపాయలు రుణాలు మంజూరు చేసి లక్ష్యాన్ని అధిగమించినట్లు తెలిపారు. మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్ప్రైజెస్ (ఎం ఎస్ ఎం ఈ) రంగంలో రు.3,532 కోట్ల రుణ మంజూరు లక్ష్యానికి, రు.3536 కోట్ల రూపాయలు రుణాలు మంజూరు చేసి నూరు శాతం పైగా లక్ష్యాన్ని సాధించామన్నారు. ముఖ్యంగా కౌలు రైతులకు పంట రుణాలు మంజూరుకు బ్యాంకర్లు ముందుకు రావాలని, వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఇతోదికంగా కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయాలన్నారు. జిల్లా అధికార యంత్రాంగానికి సహకరించి నిరుపేదల కోసం అమలు చేస్తున్న పథకాల అమలుకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయాలని, ముఖ్యంగా చిన్న సూక్ష్మ మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటుకు, స్వయం ఉపాధి పథకాలు అమలుకు బ్యాంకర్లు సహకరించాలన్నారు. సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్డీఎం) జయవర్ధన్, ఇండియన్ బ్యాంక్ డిజిఎం సుబ్రహ్మణ్యం, స్టేట్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ ఫణి కుమార్, యూనియన్ బ్యాంక్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ సంతోష్, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ కే వెంకట్రావు, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

పట్టాల సాధనకు సిపిఎం అభ్యర్థిని గెలిపించండి

32వ డివిజన్ పాదయాత్రలో బాబూరావు



వృద్ధురాలితో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబూరావు

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో పట్టాల సాధనకు రానున్న ఎన్నికల్లో కమ్యూనిస్టులకు మద్దతుగా నిలవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు పిలుపునిచ్చారు. సెంట్రల్ నియోజకవర్గంలోని 32వ డివిజన్ శాంతినగర్, బసవ తారకనగర్, డొంక రోడ్డు, అయోధ్య నగర్ తదితర ప్రాంతాల్లో సిపిఎం, సిపిఐ నాయకులు బాబురావుతో కలిసి బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో కమ్యూనిస్టులకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. చెత్త పన్ను బలవంతంగా వసూలు చేస్తున్నారని, వికలాంగుల పెన్షన్ పొందుతున్న వారి వద్ద నుండి కూడా పెన్షన్‌లోనే చెత్త పన్ను తీసుకుంటున్నారని, రోడ్లపై వ్యాపారాలు చేసుకునే వారి వద్ద నుండి నెలకి రూ.150 చొప్పున చెత్త పన్ను వసూలు చేస్తున్నారని ప్రజలు నాయకులు తెలిపారు. చెత్త పన్నుకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని, చెత్తపన్ను లేకుండా చేస్తామని వామపక్షాల నేతలు ప్రజలకు హామీ నిచ్చారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ ముందు రోజే బడా కంపెనీలకు 50 వేల ఎకరాలను కట్టబెట్టిన జగన్ సర్కార్ పేదలకు ఇళ్ల స్థలాలు, పట్టాలు ఇవ్వకుండా మొండిచేయి చూపిందని దుయ్యబట్టారు. రైల్వే ఖాళీ స్థలాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందన్నారు. రైల్వే లైన్లకు దూరంగా ఉన్న ఇళ్లకు పట్టాలు ఇవ్వకుండా పాలకులు కుంటి సాకులు చెబుతున్నారన్నారు. ప్రభుత్వ ఇరిగేషన్ భూములను అధికార వైసిపి, టిడిపి నేతలు కబ్జా చేశారని ధ్వజమెత్తారు. పేదలకు రిజిస్ట్రేషన్ చేయడానికి నిబంధనలను పాలకులు సాకుగా చూపుతున్నారన్నారు. విజయవాడ సెంట్రల్‌లో సిపిఎంను గెలిపిస్తే ఇళ్లపట్టాలు, రిజిస్ట్రేషన్లు అందిస్తామన్నారు. రైల్వేలను ప్రైవేటీకరిస్తున్న కేంద్రం రైల్వే భూములలో డన్న పేదలను ఖాళీ చేయించి వాటిని బడా కంపెనీలకు కట్టబెట్టడానికి కుట్ర పన్నిందన్నారు. వైసిపి ప్రభుత్వం కేంద్రంతో జతకట్టి పేదల నోట్లో మట్టి కొడుతుందని, బిజెపితో జతకట్టిన టిడిపి ప్రజలకు ద్రోహం చేస్తుందని విమర్శించారు. గత పది సంవత్సరాలుగా టిడిపి, వైసిపి ప్రజా ప్రతినిధులు నగరంలో ఉన్న పేదలకు పట్టాలు ఇవ్వటంలో వైఫల్యం చెందారన్నారు. ఇరు పార్టీల ప్రజా ప్రతినిధులు స్వాతంత్ర సమరయోధుల భూములు మొదలుకొని, ఇరిగేషన్ రెవెన్యూ, నగరపాలక సంస్థ భూములను కబ్జా చేశారని విమర్శించారు. పేదలకు మాత్రం నిబంధనలు సాకు చెప్పి పట్టాలు ఇవ్వటానికి నిరాకరిస్తున్నారన్నారు. పేదలను మోసగించిన బిజెపి, వైసిపి, టిడిపిలకు రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు, సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణరావు, నాయకులు ప్రభుదాసు, సుందర రామరాజు, పద్మ, కృష్ణమూర్తి, సిపిఐ నేతలు డిబికే రావు, సీతారావమ్మ, రాహేలమ్మ, డి.బాలకోటేశ్వరరావు, పత్తిపాటి రాజు, విమల్‌కుమార్, పి.రాజ్యలక్ష్మి, వై.అనసూయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై జాతీయ సదస్సు



ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై జాతీయ స్థాయి వర్క్‌షాపు బుధవారం కళాశాల ఆడిటోరియంలో ప్రారంభమైంది. సదస్సును ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు డాక్టర్ వి.శర్వాణి, ఆంగ్ల విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డి.ప్రవీణ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా రంగంలో ఎప్పటికపుడు నూతన ఆవిష్కరణలు జరుగుతున్నాయన్నారు. ఇందులో భాగంగానే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అనేది వేగంగా మార్పులు తీసుకువస్తుందన్నారు. దీనిపై విద్యార్థులకు తెలియచేయాలనే ఉద్దేశంతో రెండు రోజుల పాటు జాతీయ స్థాయి సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసదస్సులో దేశ వ్యాప్తంగా వివిధ విద్యా సంస్థల నుండి ప్రొఫెసర్లు, విద్యావేత్తలు పాల్గొని వివరిస్తారన్నారు. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో వస్తున్న మార్పులు, వేగంగా చోటు చేసుకుంటున్న పరిణామాలు, భవిష్యత్తులో వీటి ఉపయోగాలు గురించి విద్యార్థులకు తెలియచేయడంతో పాటు పేపర్ ప్రజంటేషన్ కూడా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ కళాశాల లెక్చరర్ డాక్టర్ జె.శారదాలక్ష్మి పలువురు విద్యావేత్తలు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి రాకుండా చూడాలి : సత్యబాబు

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగరంలో వేసవి నీటి ఎద్దడి నివారణకు తగిన చర్యలు చేపట్టాలని సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు కోరారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ కృష్ణానది ప్రకాశం బ్యారేజీ ఎగువ ప్రాంతంలో 6.1 అడుగులలో 1.68 టీఎంసీల నీటి నిల్వలు మాత్రమే ఉన్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వచ్చే వేసవిలో నగర ప్రజల అవసరాలకు సరిపడా మంచి నీటిని సరఫరా చేయడానికి ప్రత్యామ్నాయ చర్యలను ముందస్తుగా చేపట్టాలని కోరారు. వర్షాలు విస్తారంగా పడిన సందర్భంగా కృష్ణా నదిలో నీటిని నిల్వ ఉంచవలసిన సమయంలో దిగువ ప్రాంతానికి వృథాగా పంపిణీ చేయడం వల్ల ఈ పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు.

చెక్‌పోస్ట్‌ల వద్ద తనిఖీ

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగర డిసిపి అధిరాజ్ సింగ్ రాణా, నగర మునిసిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పున్డ్కర్, ఇతర అధికారులతో కలిసి గుణదల ఇన్నర్ రింగ్ రోడ్, రామచంద్రపాలెం చెక్‌పోస్ట్‌లను నగర పోలీసు కమిషనర్ కాంతిరాణాటాటా పరిశీలించి, వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున చెక్ పోస్టు సిబ్బంది ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం, నాటు సారా, గంజాయి మొదలగు ఇతర అక్రమ రవాణాలను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. సిబ్బంది నిరంతరం వాహన తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. నగదు, మద్యం మొదలగునవి పట్టుబడిన యెడల తక్షణమే అధికారులకు సమాచారం అందించి తదుపరి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అజిత్ సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం పాతపాడు, పాములకాలువ ఏరియాలను పరిశీలించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగర డిసిపి అధిరాజ్‌సింగ్‌రాణా పోలింగ్ కేంద్రాలను బుధవారం పరిశీలించారు. సౌత్ డివిజన్, కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఆయా కేంద్రాల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలు, మౌలిక సదుపాయాలపై అన్ని శాఖల అధికారుల సమన్వయంతో తీసుకోవాల్సిన చర్యలపై డిసిపి పలు సూచనలు సలహాలిచ్చారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఎసిపి జి.రత్నరాజు, కృష్ణలంక ఇన్స్పెక్టర్ ఎ.మురళీకృష్ణ పాల్గొన్నారు.

ఢిల్లీలో జర్నలిస్టులపై దాడి హేయం : ఎపిడబ్ల్యుజెఎఫ్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్ : ఢిల్లీలో ప్రధాని నివాసం ముందు ఆందోళన చేస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తల ఆందోళనను కవర్ చేయడానికి వెళ్లిన జర్నలిస్టులపై ఢిల్లీ పోలీసులు చేసిన దాడిని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) విజయవాడ నగర, కృష్ణాజిల్లాల కమిటీలు తీవ్రంగా ఖండించాయి. ఈ మేరకు నగర అధ్యక్ష కార్యదర్శులు కె.కలిమిశ్రీ, ఎం.బి.నాథన్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జె.వెంకటప్పయ్య, వై.శ్రీనివాస్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఆప్ కార్యకర్తల ధర్నాను కవర్ చేస్తున్న తీస్తున్న ఇద్దరు ప్రముఖ న్యూస్ ఛానల్‌కు చెందిన ఫోటో జర్నలిస్టులపై పోలీసులు అనుచితంగా ప్రవర్తించారని, కొందరు పోలీస్ అధికారులు ఇండియా టుడే గ్రూపుకు చెందిన అరుణ్ ఠాకూర్ అనే సీనియర్ ఫొటో జర్నలిస్టు గొంతు పట్టుకున్నారని తెలిపారు. హిందుస్థాన్ టైమ్స్‌కు చెందిన మరో ఫోటో జర్నలిస్టు సల్మాన్ ఆలీ మోచేతిని విరగ్గొట్టారని, ఫొటో జర్నలిస్టులపై ఢిల్లీ పోలీసుల దాష్టీకాన్ని ఏపీడబ్ల్యూజేఎఫ్ తీవ్రంగా ఖండిస్తోందని పేర్కొన్నారు. రాజకీయ నిరసనలు కవర్ చేయడం కోసం వెళ్లడం అనేది ఫోటో జర్నలిస్టుల విధని, వారి విధులు నిర్వహించకుండా పోలీసులు అడ్డుకోవటం, వారిపై దాడులు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమైన చర్యని వారు పేర్కొన్నారను. జర్నలిస్టులపై దాడి చేసిన వారిని విచారించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

30న రన్ ఫర్ జీసస్

370 చోట్ల నిర్వహణకు ఏర్పాట్లు



శివాజీరాజు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ పర్వదినాలు పురస్కరించుకుని ఈ నెల 30వ తేదీ శనివారం ఉదయం 5.30 గంటలకు రాష్ట్ర వ్యాప్తంగా 370 సెంటర్లలో 'రన్ ఫర్ జీసస్' కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు రన్ ఫర్ జీసస్ కో ఆర్డినేటర్ రెవరెండ్ బెల్లంకొండ శివాజీరాజు తెలిపారు. నగరంలోని ఆయన కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేథలిక్, ప్రొటెస్టెంట్ తదితర క్రైస్తవ సంఘాలు, ఫెడరేషన్ ఆఫ్ తెలుగు చర్చెస్ సంయుక్త ఆధ్వర్యంలో ఒక వేదిక మీదకు వచ్చి ఈ రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏపీలోని 370 సెంటర్లలో జరిగే రన్‌లో తెలుగు రాష్ట్రాల బిషప్‌లు, ప్రీస్టులు, పాస్టర్స్, ఆర్ఎఫ్‌జె కో ఆర్డినేటర్లు, యువతీ, యువకులు, విశ్వాసులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయడానికి ఇప్పటికే ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు.

సోచ్ సమ్మర్ కలెక్షన్స్ ప్రారంభం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ప్రముఖ అకేషన్ బ్రాండ్ 'సోచ్' వేసవి సందర్భంగా సరికొత్తగా స్ప్రింగ్స్ పేరుతో సమ్మర్ కలెక్షన్స్‌ను ప్రారంభించినట్లు ఎం.జి.రోడ్డు సోచ్ షోరూమ్ ప్రతినిధి ఎం.ఎస్.కె.ప్రసాద్ తెలిపారు. నగరంలోని షోరూమ్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ప్రతి ఏటా సమ్మర్ సందర్భంగా ప్రత్యేకంగా కలక్షన్స్‌ను ఆవిష్కరిస్తామని ఇందులో భాగంగానే 'సమ్మర్ కలెక్షన్స్ 2024'ను తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈకొత్త కలక్షన్స్‌లో సమ్మర్ వార్డ్‌రోబ్‌ను ప్రత్యేకమైన ఎథ్నిక్‌అందాలతో తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. అనేక రకాల ఫ్యాబ్రిక్స్, స్టైల్స్ ఉన్నాయనానరు. ఇండిగో హ్యూస్, షిఫ్లీ చిక్, కోటా కోచర్, ఐవరీ ఎలిగన్స్, బ్రీజీ థ్రెడ్స్, వివిడ్ బ్లూమ్స్ వంటి థీమ్‌ల యొక్క క్యూరేటెడ్ పాలెట్, కలక్షన్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇవే కాకుండా చీరలు, చుడీదార్ సెట్‌లు, డ్రెస్‌లు, కుర్తాలు, కప్తాన్‌లు, లెహంగాలతో కూడిన ఆలోచనాత్మక శ్రేణి డిజైన్‌లు కూడా ఉన్నాయన్నారు. రూ.1,498 ప్రారంభ ధరతో వేసవి కలక్షన్స్ అన్ని సోచ్ అవుట్‌లెట్‌లలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

కెబిఎన్‌లో ఉత్సాహంగా స్పోర్ట్స్ డే వేడుకలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: విద్యార్థులు సామాజిక చైతన్యాన్ని పెంపొందించుకొని తాము చదివిన విద్యకు సార్ధకతను చేకూర్చుకోవాలని దుర్గగుడి కార్యనిర్వహణాధికారి కెఎస్ రామారావు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల స్పోర్ట్స్ డే వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రామారావు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం



ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమాజాన్ని అర్థం చేసుకోవాలన్నారు. సామాజిక చైతన్యంతో పాటు బాధ్యతయుతంగా ముందుకు సాగాలన్నారు. మారుతున్న పరిస్థితులను గమనిస్తూ తమను తాము తీర్చిదిద్దుకోవాలని సూచించారు. కెబిఎన్ కళాశాల 59 సంవత్సరాల ప్రస్థానం విజయవంతంగా కొనసాగించటం ఆనందాన్ని కలిగిస్తోందని అన్నారు. కళాశాల పాలకవర్గ పెద్దలను అభినందిస్తున్నట్లు చెప్పారు. గుంటూరు టీజేపీఎస్ కళాశాల కార్యదర్శి కేవీ బ్రహ్మాము మాట్లాడుతూ సుమారు ఆరు దశాబ్దాలుగా కేబీఎన్ కళాశాల విద్యారంగానికి చక్కని సేవలందిస్తుందన్నారు. కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు టీ శేషయ్య, తూనికుంట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ కాలానుగుణంగా వస్తున్న మార్పులు, ఆవిష్కరణలను గమనంలో ఉంచుకొని విద్యార్థులను తీర్చిదిద్దేందుకు పలు



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దుర్గగుడి ఇఒ

కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ గడిచిన విద్యా సంవత్సరంలో వివిధ రంగాల్లో సాధించిన విజయాలను వివరించారు. అలాగే విద్యార్థులు అందిపుచ్చుకున్న ఉపాధి అవకాశాలను తెలిపారు. కళాశాల సహాయ కార్యదర్శి జీవి రామారావు, కోశాధికారి అన్నం రామకష్ణారావు, వైస్ ప్రిన్సిపాల్స్ ఎం వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, డాక్టర్ కే రామకష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతికాంశాలు అలరించాయి.